సాక్షి 24|7

సూర్యాపేట

ఆదివారం 7-1-2018

సర్కారు బడిపై విలీన కత్తి వేలాడుతూనే ఉంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో పలు పాఠశాలలను మూసివేయడానికి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా అధికారులు నివేదికలు తయారు చేస్తున్నారు.



- మళ్లీ తెరపైకి హేతుబద్ధీకరణ ప్రక్రియ
- విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న స్కూళ్ల వివరాలు కోరిన విద్యాశాఖ
- జిల్లాలో 119 పాఠశాలలు మూసి వేసే అవకాశం..?
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

విలీన ముప్పు!

సూర్యాపేటటౌన్ :

ప్రభుత్వ పాఠశాలల హేతుబద్ధీకరణపై ఏడాది కాలంగా తర్జనభర్జనలు సాగుతున్న విషయం తెలిసిందే. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న స్కూళ్లను సమీపంలోని పాఠశాలల్లో విలీనం చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు మరోసారి కోరడంతో పలు స్కూళ్ల మూసివేత దిశగా అడుగులు పడుతున్నట్టు స్పష్టమవుతోంది. విద్యార్థుల సంఖ్య 10లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలు, 20లోపు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు, 30లోపు ఉన్న ఉన్నత పాఠశాలల వివరాలను పంపించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా అధికారులు ఎంఈఓల

- మిగతా 2లో ▶

జిల్లాలో స్కూళ్ల వివరాలు..

ప్రాథమిక పాఠశాలలు	698
10మందిలోపు విద్యార్థులున్నవి	76
ప్రాథమికోన్నత	84
20మందిలోపు విద్యార్థులున్నవి	39
జిల్లా పరిషత్ ఉన్నత	234
30మందిలోపు విద్యార్థులున్నవి	4

ఆదినారాయణరెడ్డికి

కన్నీటి వీడ్కోలు

- 13 రోజుల తర్వాత స్వగ్రామానికి మృతదేహం
- ఇంజంవారిగూడెంలో అంత్యక్రియలు
- మిన్నంటిన కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు
- నివాళులర్పించిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఆస్ట్రేలియాలో మృతి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొన ఆదినారాయణరెడ్డి (33)కి స్వగ్రామమైన నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెంలో శనివారం కుటుంబసభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. తండ్రి వెంకట్‌రెడ్డి దహనసంస్కారాలు నిర్వహించారు.

- నేరేడుచర్ల (హుజూర్‌నగర్) - వివరాలు 3లో



రైతుల ఆత్మగౌరవం పెంచేలా పథకాలు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం
- పెద్దకాపర్తిలో రైతులతో ముఖాముఖి
- హాజరైన మంత్రి జగదీశ్‌రెడ్డి

- 4లో

నేటి వీకెండ్‌లో..



వార్డెన్‌ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థినుల ఆందోళన

సూర్యాపేట : హాస్టల్‌లో తమ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్ విద్యార్థినులు శనివారం రాత్రి హాస్టల్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీన హాస్టల్‌లో వండిన చికెన్ తిని సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, కనీసం వైద్య పరీక్షలు కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. భోజనాలు సరిగా ఉండడం లేదని, ఈ విషయమై ప్రశ్నిస్తే తమను దుర్భాషలాడుతున్నట్లు తెలిపారు. రెండు రోజులకు ఒక సారి మాత్రమే హాస్టల్‌కు వస్తుందని, తమ బాగోగులు చూసుకోవడం లేదన్నారు. వార్డెన్‌పై ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థినులు

హాస్టల్ వార్డెన్‌తో పాటు వర్కర్లు సైతం దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విషయాన్ని తెలుసుకున్న బంజారా సంఘం నాయకులు వీరికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్‌ను సందర్శించేందుకు వచ్చిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంజీవరావును విద్యార్థులు, బంజారా సంఘం నాయకులు ప్రశ్నించగా వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలంటూ రెండు రోజుల కిందట కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

అల్లుకున్న బంధం





సూర్యాపేట పట్టణంలోని బాలాజీనగర్‌లో ఓ ఇంట్లో సొరతీగ ఇల్లంతా అల్లుకుంది. దీంతో ఇంటికి పచ్చటి శోభ సంతరించుకుని చూపరులను ఆకట్టుకుంటోంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు షురూ

భానుపురి (సూర్యాపేట):

సుధాబ్యాంకు 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గాంధీపార్కులో నిర్వహించిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సుధాబ్యాంకు నుంచి ర్యాలీగా గాంధీ పార్కుకు చేరుకున్నారు. అనంతరం త్యాగరాజ చిత్రపటానికి నివాళుర్పించి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను బ్యాంకు చైర్మన్ మీలా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు గణేష్, మీలా మహదేవ్, రాధాకృష్ణ, నిర్మల, అశోక్‌కుమార్, శంకర్‌లాల్, టీఆర్‌ఎస్ నాయకులు కట్కూరి గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఉత్సవాలు ప్రారంభిస్తున్న మీలా సత్యనారాయణ



గాన కచేరీ చేస్తున్న కళాకారులు



నృత్యాలు చేస్తున్న కళాకారులు

బడుగులను ఆదుకోవడంలో విఫలం

మఠంపల్లి : బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించి ఆదుకోవడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీ మాస్ జిల్లా కన్వీనర్ ధీరావత్ రవినాయక్ అన్నారు. శనివారం మండలంలోని యాతవాకిళ్లలో టీ మాస్ సర్వేలో పాల్గొన్న ఆయన ప్రజలనుంచి సమస్యలను సేకరించిన అనంతరం మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలు డబల్ బెడ్ రూం ఇళ్లు, రిజర్వేషన్లు, మూడు ఎకరాల భూ పంపిణీ తదితర హామీలు అమలు పరచకపోగా గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు సైతం బిల్లులు చెల్లించలేదన్నారు. ముఖ్యంగా రైతులకు కోరకుండానే 24 గంటలు విద్యుత్ సరఫరా ఇస్తున్నామంటూ భూగర్భ జలాలు అడుగంటేలా చేస్తున్నారని అలాకాకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి 12 గంటల విద్యుత్‌ను అమలు పరచాలన్నారు. మండలంలోని రాంచంద్రాపురం తండ,భీమ్లా తండా తదితర గ్రామాల్లో కూడా టీ మాస్ సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, డివిజన్ నాయకులు భూక్యా పాండునాయక్, మాళోతు బాలునాయక్, ఎస్‌కె.హసన్, సైదాహుస్సేన్, నాగుల్ మీరా, ఏసు, ప్రభాకర్, నాగులు, సోమయ్య, నవ్య, సింగ్లా, వశ్య, కొండ, శ్రీను, రవి, కేశ్య, నాగు, లక్ష్మి, లింగ్య, సైదులు,గోర్య తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి మండలం యాతవాకిళ్లలో సర్వే నిర్వహిస్తున్న టీ మాస్ జిల్లా కన్వీనర్ రవినాయక్

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి దుర్మరణం

దేవరుప్పుల : రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన జనగామ–సూర్యాపేట రహదారిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా తిర్మలగిరికి చెందిన గిలకత్తుల శంభయ్య(46) జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా, విధులు ముగించుకుని శనివారం రాత్రి ఆయన తన స్వగ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా మున్పహాడ్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డి సందర్శించి కేసు నమోదు చేసుకున్నారు.

‘విలీన’ ముప్పు!

▶ మొదటి పేజీ తరువాయి

ద్వారా వివరాలను సేకరించారు.

జిల్లాలో 119 పాఠశాలలకు..

జిల్లాలో విద్యార్థుల సంఖ్య పదిలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలు 76 ఉండగా 20లోపు ఉన్న యూపీఎస్‌లు 39 ఉన్నాయి. 30లోపు విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలలు 4 ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సమీపంలోని పాఠశాలల్లో విలీనం చేసే అవకాశం ఉంది. అలాగే విద్యార్థులను సమీప పాఠశాలల్లో సర్దుబాటు చేయడంతో పాటు ఆయా పాఠశాలల్లో ఉన్న స్కూల్ అసిస్టెంట్‌లను కూడా సర్దుబాటు చేయనున్నారు.

వార్షిక పరీక్షల తర్వాత..

వార్షిక పరీక్షల అనంతరం తక్కువ సంఖ్య ఉన్న పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లాలో 76 ప్రాథమిక, 39 యూపీఎస్‌లు, నాలుగు ఉన్నత పాఠశాలలపై వేటు పడవచ్చని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా స్పష్టమవుతుంది. ఈ ఏడాది కొన్నింటిని మూసివేయాలని భావించినా..వ్యతిరేకత వస్తుండటంతో కొంత వెనుకడుగు వేశారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తక్కువ సంఖ్య ఉన్న పాఠశాలలను ఎలాగైనా మూసివేసి అందులోని ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్న ఉద్దేశంతో అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది.

నివేదిక అడిగారు



విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులు అడిగారు. మా వద్ద ఉన్న వివరాల ప్రకారం.. 76 ప్రాథమిక, 39 యూపీఎస్‌లు, 4 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. నివేదిక తయారు చేస్తున్నాం. నివేదిక పంపించాక ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయో తెలియదు. ఇప్పటివరకు స్కూళ్ల విలీనంపై ఎలాంటి ఆదేశాలు రాలేదు.

– వెంకటనర్సమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి



'సూపర్' మూన్ జిగేల్

విద్యుత్ కాంతులకంటే తానేమి తక్కువేమి కాదు.. వాటి కంటే కూడా గొప్ప వెలుతురునిస్తాన్నట్టు వెలుగుతున్నాడు .. కదూ చంద్రుడు. శనివారం రాత్రి సూర్యాపేట 65వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన లైట్లకు దీటుగా చంద్రుడు వెలుతూరు ఇచ్చాడు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు ఆశ్చర్యపోయారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

- అత్తా,మామ వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ
- మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఘటన

చింతపల్లి (దేవరకొండ): పురుగుల మందు తాగి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మాల్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన రాపోలు నర్సింహ (25) రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన పసుపుల భీమయ్య, రాములమ్మ కుమార్తె వసంతతో2015 సంవత్సరంలో వివాహం జరిగింది. దంపతులిద్దరి మధ్య తగాదాలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన నర్సింహ గతంలో పలు మార్లు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ తరుణంలోనే గత నెల 31న రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. బంధువులు అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూశనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి లింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అత్తామామ వేధింపులు నర్సింహ ఆత్మహత్యకు కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు.



నర్సింహ మృతదేహం

సారా నియంత్రణలో సత్ఫలితాలు

ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.జీవన్‌సింగ్

సూర్యాపేట : సారా నియంత్రణలో సత్ఫలితాలు సాధిస్తున్నామని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.జీవన్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నల్లబెల్లం అమ్మకాలపై నియంత్రణ లేకపోవడంతో సరిహద్దు రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు కొంత మేర వస్తుందని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల సారా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిపారు. వీటిపై సమాచారం తెలుసుకుని ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా తెల్లబెల్లం అమ్మకాలు జరపవచ్చన్నా రు. అయితే ఎక్సైజ్ అధికారుల అనుమతి తీసుకుని చిన్న మొత్తంలో అరకేజీ, కేజీల చొప్పున అమ్మకాలు జరపాలన్నారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.శ్రీనివాస్, సీఐలు తిరుపతిరెడ్డి, బాలాజీనాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌సింగ్

సుప్రీంకోర్టు క్యాప్ ఎత్తివేయాలి

ప్రొఫెసర్ కంచె ఐలయ్య

నాగార్జునసాగర్ : సుప్రీంకోర్టు పెట్టిన 50శాతం క్యాప్ ఎత్తివేసి జనాభా ప్రాతిపదికన అగ్రకులాలతో సహా అన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని ప్రొఫెసర్ కంచె ఐలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం నాగార్జునసాగర్‌లో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మాదిగల రాజకీ య శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒకప్పుడు రిజర్వేషన్లు ఇస్తామంటే చిన్నతనంగా భావించి మాకు వద్దన్న పటేల్, కమ్మ, కాపు, రెడ్డి, తదితర కులాలన్నీ నేడు రిజర్వేషన్లు పెంచాలని, వేరే కులాల్లో కలపాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. తాము దళితులుగా ఉంటామంటున్నారంటే దళితకులం ఎంతగొప్పదో అర్థం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ కోరుకున్న అసమానతలు లేని సమాజం ఏర్పడాలంటే నిచ్చెనమెట్ల కులవ్యవస్థతో నిర్మితమైన భారతదేశానికి మాదిగ మహిళ ప్రధాని కావాలన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల పిల్లలు చదివే పాఠశాలలకు గల వసతులనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కల్పించాలన్నారు.

మద్దతు ఇస్తూనే మోకాలడ్డుతున్నాయ్

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తూనే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మోకాలడ్డుతున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ ఆరోపించారు. అంతకుముందు మాదిగల రాజ కీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మా ట్లాడారు. తాము మాలలకు వ్యతిరేకం కాదని జనా భాకు తగిన వాటా మాత్రమే అడుగుతున్నామన్నారు. తాము చేసే ధర్మపోరాటం విద్య, ఉద్యోగ, రాజకీ య, సంక్షేమం కోసమేనన్నారు. ఈశిక్షణ తరగతుల అనంతరం నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అల్లారం రత్నయ్య, కొండ్ర శంకర్‌మాదిగ, బొడ్డు రామన్న, చింతబాబు, చిలుక మర్రిగణేష్, కత్తుల తులసీదాస్, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జెన్నీ రమణయ్యమాదిగ,ఎలీషాకుమార్, బీసీ జాతీయ నాయకులు ఆల్మాన్‌రాజు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

బీబీనగర్ (భువనగిరి) : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందారు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటనల వివరాలు.. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన మాయకోటి అరుణ(50) తన కుమారుడితో కలసి బైక్‌పై బీబీనగర్ వైపు నుంచి పెద్ద కందుకూరుకు వెళ్తుండగా టోల్ ప్లాజా సమీపంలో వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అరుణను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



అరుణ మృతదేహం

ట్యాంకర్ ఢీకొని వ్యక్తి..

నేరేడుచర్ల (హుజూర్‌నగర్) : మండల కేంద్రానికి చెందిన కొణతం గోపిరెడ్డి (76) శనివారం ఉదయం హుజుర్‌నగర్ రోడ్డు నుంచి టీవీఎస్ మోపెడ్‌లో గాలి పోవడంతో నెట్టుకుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న సిమెంట్ డస్టు ట్యాంకర్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని మిర్యాలగూడ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు ఏఎస్‌ఐ సాగర్‌రావు తెలిపారు. మృతుడుకి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజుర్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ తెలిపారు.



గోపిరెడ్డి

ఆటో,బైక్ ఢీ .. యువకుడు..

గుర్రంపోడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలికి చెందిన హర్ష(22) ఎయిర్‌టెల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. హర్ష శనివారం రాత్రి నాంపల్లి నుంచి గుర్రంపోవడు వైపు వస్తున్నాడు. ఇదే క్రమంలో మండలంలోని శాఖాజిపురం గ్రామ సమీపంలో ఆటో ఢీకొట్టడంతో హర్ష అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

ఆదినారాయణరెడ్డికి కన్నీటి వీడ్కోలు

- 13 రోజుల తర్వాత స్వగ్రామానికి మృతదేహం
- ఇంజంవారిగూడెంలో అంత్యక్రియలు
- నివాళులర్పించిన ఎంపీ గుత్తా

నేరేడుచర్ల (హుజూర్‌నగర్): ఆస్ట్రేలియాలో అస్వస్థతకుగురై మృతి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొన ఆదినారాయణరెడ్డి (33)కి స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెంలో శనివారం కుటుంబసభ్యులు, బంధు మిత్రులు కన్నీటి వీడ్కోలు పలికారు. చితికి తండ్రి వెంకట్‌రెడ్డి నిప్పంటించారు. గ్రామానికి చెందిన కొన వెంకటరెడ్డి ఏకైక కుమారుడైన ఆదినారాయణరెడ్డి హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తున్నాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా ఆరు నెలల క్రితం ఆస్ట్రేలియాలోని సిడ్నిలో విధులు నిర్వర్తించడానికి వెళ్లాడు. గత డిసెంబర్ 25న తీవ్ర జ్వరంతో బాధపడుతూ అపస్మారక స్థితికి చేరాడు. మెదడు సంబంధిత వ్యాధితో ఆదినారాయణరెడ్డి మృతి చెందినట్లు అక్కడి డాక్టర్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడించారు. అతని మృతదేహం స్వగ్రామానికి రావడానికి సుమారు 13 రోజులు పట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో పాటు విదేశీ వ్యవహా రాల మంత్రి సుష్మాస్వరాజ్, రాష్ట్ర ఐటీ మంత్రి కె.తారక రామారావుతో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంప్రదింపులు జరిపి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావడానికి ప్రయత్నిం చారు.

మిన్నంటిన బంధుమిత్రుల రోదనలు

హైదరాబాద్ విమానాశ్రయం నుంచి శనివారం ఉదయం నేరుగా ఇంజంవారిగూడానికి మృతదేహాన్ని తీసుకువచ్చారు. అప్పటికే వేచిఉన్న బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. ఉద్యోగం కోసం వెళ్లిన ఆదినారాయణరెడ్డి విగతజీవుడిగా మారి గాజు పేటికలో రావడాన్ని చూసి భార్య శిరీష, తల్లిదండ్రులు రోదించినతీరు అందరినీ కంటతడి పెట్టించింది.



నివాళులర్పిస్తున్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఎంపీ గుత్తా పరామర్శ

ఆదినారాయణరెడ్డి భౌతిక కాయాన్ని నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇంజంవారిగూడెంలో సందర్శించి నివాళులర్పించారు. ఆదినారాయణరెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు తాటికొండ రామనర్సింహారెడ్డి, చెన్నబోయిన సైదులు, జ్యోతిబాబు, చింతమల్ల సైదులు, మోతీలాల్, ఇనుపాల పిచ్చిరెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొణతం చిన్న వెంకటరెడ్డి, తాళ్ల రామకృష్ణారెడ్డి, వల్లపురెడ్డి, పాండు నాయక్, రాంచందర్‌నాయక్ కిరణ్, రాంరెడ్డి, తహసీల్దార్ కృష్ణ నాయక్, జ్యోతిలక్ష్మి, అశోక్‌రెడ్డి ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

నల్లగొండ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

29.4°/15.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



రైతుల ఆత్మగౌరవాన్ని పెంచేలా పథకాలు



పెద్దకాపర్తి : పోస్టాఫీసుల ద్వారా పంటల పెట్టుబడి పథకం డబ్బులు చెల్లించాలని చేతులు లేపిన రైతులు

- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం
- పంటల పెట్టుబడి పథకం అమలుకు ప్రణాళికలు
- అందులో భాగంగానే రైతుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని వెల్లడి

చిట్యాల (నకిరేకల్) :

రైతుల ఆత్మగౌరవాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రైతుల పంటల పెట్టుబడి పథకం అమలు చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మే నెల నుంచి రైతుల ఎకరా భూమికి రూ.4 వేలు అందిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు. అందుకే ముందస్తుగా ఈ పథకం అమలుపై రైతుల అభిప్రాయాలను, సూచనలను తెలుసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని 2,635 కేంద్రాల్లో రైతు వేదికలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ వేదికల్లోనే రైతు సమన్వయ సమితిలు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. రైతు సమన్వయ సమితిలు రాబోయే రోజుల్లో క్రియాశీలకంగా పనిచేస్తామని తెలిపారు.

పంటల పథకం డబ్బులు ఎలా అందించాలి ..?

రాష్ట్ర ప్రభుత్వం మే నుంచి పెట్టుబడి కింద ఇచ్చే డబ్బులు ఎలా ఇవ్వాలని మంత్రి రైతులను ప్రశ్నించారు. దీంతో మెజారిటీ రైతులు పోస్టాఫీసుల ద్వారా అందించాలని సూచించారు. కాగా మరికొందరు ఇప్పటికే పోస్టాఫీసుల ద్వారా పింఛన్ డబ్బులకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కాగా మరికొందరు మీ సేవ కేంద్రాల ద్వారా డబ్బులు అందించాలని కోరారు. దీంతో తగిన పరిశీలన చేసి మెరుగైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

తెలంగాణ.. దేశానికే ఆదర్శం : మంత్రి జగదీశ్‌రెడ్డి

మిషన్ కాకతీయ, మిషన్ భగిరథ, నిరంతర విద్యుత్, పంటల పెట్టుబడి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా మారనుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని 12 గంటలు చాలన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ జగన్నాథం, ఉద్యానవన శాఖ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీ పీ బట్టు అరుణ అయిలేష్, జెడ్పీటీసీ శేపూరి రవీందర్, సర్పంచ్ కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, కాటం వెంకటేశం, కూనూరు సంజ య్‌దాస్‌గౌడ్, వెంకటేశం పాల్గొన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	160	190

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

Bhanupuri plus
మన సూర్యాపేట | సాక్షి | ఆదివారం | జనవరి | 7 | 2018



Sunday Special

సూర్యాపేటటౌన్ 9010203756, సూర్యాపేట రూరల్ 9703717761, సూర్యాపేట అర్బన్ 9848469626, భానుపురి 9010934426
తాళ్లగడ్డ 9912859928, పెన్‌పహాడ్ 9553529336, ఆత్మకూర్.ఎస్ 9347698456, దురాజ్‌పల్లి 9951048986, చివ్వెంల 9705346255

చిట్టి రోబో



భానుపురి(సూర్యాపేట): పిల్లల వినోదం కోసం అధునాతన ఆట వస్తువులు మార్కెట్లోకి వస్తున్నాయి. ప్రస్తుతం రిమోట్ ఆధారంగా నడిచే అన్ని రకాల ఆట వస్తువులు ఉండగా.. కొత్తగా చిట్టి రోబో పిల్లలను ఆకర్షిస్తోంది. అచ్చంగా రోబోను పోలిన డిజైన్‌తో ఉన్న దీని ధర రూ.3వేల వరకు ఉన్నప్పటికీ చిన్నారులు ఆసక్తి చూపడంతో మార్కెట్‌లో వీటికి భలే డిమాండ్ ఉంది. జిల్లా కేంద్రంలోని కొన్ని షాపుల్లో వీటిని ముందుగా ఆర్డర్ చేస్తేనే దొరికే పరిస్థితి నెలకొందంటే వీటి అమ్మకాలు ఎలా ఉన్నాయో వేరే చెప్పనక్కర్లేదు.

పిల్లలను ఆకర్షిస్తున్న చిట్టి రోబో

ఆరోగ్య 'యోగ'ం

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ బిజీబిజీ జీవితాన్ని గడుపుతూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. శారీరకంగా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో చాలామంది యోగా చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఉదయం లేచి వివిధ రకాల ఆసనాలతో యోగా సాధన చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. నేటి ప్రపంచంలో పట్టణ ప్రాంతాల్లో యోగాకు రానురాను ప్రజాదరణ పెరుగుతూ వస్తోంది. ఈ ఆదివారం యోగా గురించి ప్రత్యేక కథనం..

ఆసనాలు వేస్తున్న పురుషులు, మహిళలు



- ఆసనాలపై ఆసక్తి చూపుతున్న ప్రజలు
- నిత్య సాధనతో మెండైన జ్ఞాపకశక్తి
- నియంత్రణలో వివిధ రకాల వ్యాధులు
- యోగాకు పెరుగుతున్న ఆదరణ





సూర్యాపేట :

యోగా సాధనతో ప్రతిఒక్కరికీ ఎంతో మేలు చేకూరనుంది. అందుకేనేమో ప్రధాని నరేంద్రమోదీ యోగా చేయమని దేశప్రజలకు పిలుపునిచ్చారు. దీంట్లో భాగంగానే ప్రతిఏటా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని రెండేళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. దీంతో ఆరోజున ప్రపంచ వ్యాప్తంగా యోగా డేను జరుపుకుంటున్నారు.

యోగాతో లాభాలు..

యోగా సాధన చేయడం ద్వారా మధుమేహం, అస్తమా, రక్తపోటు, గుండెనొప్పి, నడుం నొప్పి, మోకాళ్ల నొప్పి, అజీర్తి సమస్యలు దరిచేరవు. ఒక వేళ ఉంటే నియంత్రణలోకి వస్తాయి. ఆరోగ్యంతో పాటు శరీర సౌందర్యం మెరుగుపడుతుంది. విసుగు, అలసట తగ్గుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, చురుకుదనం పెరుగుతుంది. ఒత్తిడితో కలిగే నీరసం, భయం, ఆగ్రహం, ప్రతికూల ఆలోచనలను యోగాతో అడ్డుకోవచ్చు. యోగాతో మనసుకు ప్రశాంతతచేకూరి ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత సిద్ధిస్తాయి. ముఖ్యంగా బరువుతగ్గడానికి తోడ్పడుతుంది. వివిధరకాల గుండె జబ్బులను రాకుండా అదుపుచేస్తుంది. మనిషిలో ఆత్మ విశ్వాసం పెరగడానికి ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే మొండివ్యాధులకు ప్రత్యామ్నాయం యోగానే అన్నది నిపుణుల మాట.

13 ఏళ్లుగా యోగాలో శిక్షణ



యోగా సర్వరోగ నివారణి. పని ఒత్తిడి పెరుగుతున్న ఈ రోజుల్లో చిన్న చిన్న సమస్యలతో కుంగిపోతున్నారు. వీటన్నింటికి ఏకైక మార్గం యోగా. సూర్యాపేటలో 13 సంవత్సరాలుగా యోగా నేర్పిస్తున్నాను. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి యోగాలో శిక్షణ ఇస్తున్నాను.

రామసాని వెంకటరెడ్డి, యోగాగురువు

భళా.. కళా నైపుణ్యం



కళా నైపుణ్యం ఉంటే ఏ పని చేసుకోనైనా బతుకు బండి లాగవచ్చునని నిరూపిస్తున్నాడు ఓ యువకుడు. సూర్యాపేట పట్టణంలో శనివారం తన కళా నైపుణ్యంతో పట్టణంలో కీ చైన్‌ల పై పేర్లను, బొమ్మలను వేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బియ్యపు గింజపై పేర్లను రాయగలను అని బోర్డు పెట్టుకొని జీవనం సాగిస్తున్న దృశ్యాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించినది.

- సాక్షిఫొటోగ్రాఫర్, సూర్యాపేట

PUBLIC DEMAND


శివారు ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలి



దురాజ్‌పల్లి : పట్టణంలోని శివారు ప్రాంతాలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదు. మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 10 రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని ప్రజలు వాపోతున్నారు. దోమల బెడద అధికంగా ఉండడంతో విషజ్వరాలు సోకుతున్నాయి. పట్టణ శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.

- నాగయ్య, సూర్యాపేట

పోస్టాఫీస్‌ను శాంతినగర్‌కు మార్చాలి



దురాజ్‌పల్లి : గతంలో పట్టణంలోని 14 వ వార్డు పరిధిలోని శాంతి నగర్‌లో పోస్టాఫీస్ ఉండేది. దానిని జమ్మిగడ్డకు మార్చారు. పోస్టాఫీస్ మార్చడంతో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు తీసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జమ్మిగడ్డ పోస్టాఫీసులో పింఛన్‌దారులు అధిక సంఖ్యలో ఉండడంతో రోజుల తరబడి తిరగవలసి వస్తుంది. శాంతినగర్‌లో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలి.

- కోట గోపి, సూర్యాపేట

కంపచెట్లను తొలగించాలి



దురాజ్‌పల్లి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఖాళీ ఇళ్ల స్థలాలు, ప్రదేశాల్లో గుంపులు, గుంపులుగా కంప చెట్లు , పిచ్చి చెట్లు పెరిగాయి. దీంతో కోతులు, పందుల బెడద ఏర్పడడంతో పాటు అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుంది, విషపురుగుల సమస్యల కూడా పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బదులు కలుగకుండా ఉండేందుకు ఖాళీ ప్రదేశాల్లో ఉన్న పిచ్చి చెట్లను తొలింగించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- జిల్లేపల్లి నర్సింహారావు, సూర్యాపేట

పనులు వేగవంతం చేయాలి

- యాదాద్రి ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన సీఎంఓ భూపాల్‌రెడ్డి
- అధికారులకు తగు సూచనలు, సలహాలు



నిర్మాణ పనులు పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న సీఎంఓ భూపాల్‌రెడ్డి

యాదగిరికకొండ (ఆలేరు):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎంఓ భూపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఆర్‌అండ్ బీ అధికారులకు తగిన సూచనలు సలహాలిచ్చారు. నాలుగు దిక్కులకు రా నున్న రాజగోపు రాల పనులు మరింత ఆలస్యం కానివ్వ కూడదన్నారు. అలాగే దక్షిణదిక్కులో రానున్న రాజగోపురం మరింత ఆలస్యం కాకుండా పనులను వేగవంతం చేయాల న్నారు. అలాగే ప్రస్తుతం పనులు నడు స్తున్న గర్భాలయంపై స్లాబ్‌ను వేసే పను లు చకచకా కానివ్వాలన్నారు. ఈ పను లన్నీ ఎప్పటికప్పుడు సచివాలయంలో సీఎం కేసీఆర్ పర్యవేక్షిస్తున్నారని పేర్కొ న్నారు. అంతకు ముందు ఆయన గర్భా లయం, ఆళ్వార్ల స్థూపాలు, ఆలయంలో రానున్న ముఖ మండపాలు, రాజ గోపు రం నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఆర్కిటెక్టు ఆనంద్‌సాయి, ఆర్‌అండ్ బీ అధికారులు రవీంద్రనాయక్, స్థపతు లు సుందర్‌రాజన్, వేలు, వైటీడీఏ ప్రధా న కార్యదర్శి మధు, పాల్గొన్నారు.

ఆలయంలో విశేష పూజలు



యాదగిరికొండ (ఆలేరు) : యాద గిరిగుట్ట శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో శనివారం స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నిత్య కైంక ర్యాలను నిర్వహించారు. అలాగే పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపచేశారు. వివిధ రకాల పుష్పాలతో శోభా యమానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవా ర్ల సేవకు ముందు వేద పండితులు, రుత్విక్కులు, పంచ సూక్తా లు, పంచోపనిషత్తులు, దశ శాంతులను పారాయణం చేశారు. ఉదయం సుదర్శన హోమంలో లక్ష్మీ, గరుడ, నారాయణ, ఆం జనేయం, వంటి దేవతల మూల మంత్రాలతో హవనం చేశారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు , ఈఓ గీతారె డ్డి , ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, సురేం ద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వామి, కాండూరి వెంకటాచార్యు లు అధికారులు దోర్బలభాస్కర శర్మ, సంద్ర మల్లేష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- చెర్వుగట్టుపై భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నార్కట్‌పల్లి (నకిరేకల్) : చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర శర్మ స్వామి బ్రహ్మోత్సావాలను విజయవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందు లు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపడుతున్న పనులను వారు శనివారం జేసీ నారాయణరెడ్డితో కలిసి పరిశీలించారు. ముఖ్యమంగా వస తుల కల్పన, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు.గుట్టపైకి వెళ్లే వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటచారి, ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ నల్లవెంకన్న, దేవాలయ ఏసీ సులోచన, ఆర్టీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ విజయలక్ష్మి, సీఐ కాస్త్రోరెడ్డి , ఎంపీడీఓ గుర్రం సురేశ్, కార్యనిర్వహణ అధికారి అంజనారెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకుడు రామలింగేశ్వరశర్మ, సర్పంచ్ మల్లగ రమ ణ బాలకృష్ణ, ఎంపీటీసీ నల్ల అనిత, తిరుపతిరెడ్డి, యామ దయకర్, మోహన్‌రెడ్డి, లింగస్వామి ఉన్నారు.

వేములవాడకు బస్ సర్వీస్ ప్రారంభం

రాజాపేట (ఆలేరు) : యాదగిరిగుట్ట నుంచి రాజాపేట మీదుగా వేమలవాడకు వెళ్లేందుకు శనివారం బస్ సర్వీస్‌ను ప్రారంభించినట్లు డిపో డిప్యూటీ సూప రింటెండెంట్ అనూక్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు యాదగిరిగుట్ట నుంచి బయలుదేరి రాజాపేట, కొమురవెల్లి, సిద్దిపేట, సిరిసిల్లా మీదుగా వేములవాడకు మధ్యాహ్నం 3-15కు చేరుకుంటుందని, అనంతరం తిరిగి బయలుదేరి ఇవే గ్రామాల మీదుగా యాదగిరిగుట్టకు సాయంత్రం 6-45 గంటలు చేరు కుంటుంది. తిరిగి బయలుదేరి రాత్రి 10 గంటలకు వేములవాడకు చేరుకుంటుందని ఇలా రెండు ట్రిప్పులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు బస్సు సౌక ర్యాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో డ్రైవర్ శ్రీను, కండాక్టర్లు ఆర్ లక్ష్మీపతి, నర్సయ్య, గ్రామస్తులు నాగరాజు, శంకర్ పాల్గొన్నారు.


బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

20న ఉమ్మడి జిల్లా నియోగి బ్రాహ్మణ సమావేశం


మాట్లాడుతున్న బండారు రాంప్రసాదరావు

నల్లగొండ కల్చర్ : నల్లగొండ పట్టణంలో ఈ నెల 20వ తేదీన ఉమ్మడి జిల్లా నియోగి బ్రాహ్మణ రాజకీయ వేదిక సమావేశం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాదరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చకి లం వేణుగోపాల్‌రావు ఇంట్లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కరణాలుగా పిలువబడుతున్న నియోగి బ్రాహ్మణులు, ఆస్తులు కోల్పో యి, ఇప్పటి పరిస్థితుల్లో ఇమడలేక సతమతమవుతున్నా రన్నారు. సమస్యల సాధనకు నియోగి బ్రాహ్మణులంతా ఒక్కటిగా ఉండి పోరాడాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. సమావేశానికి బ్రాహ్మణులు అధిక సంఖ్య లో తర లిరావాలని కోరారు. సమావేశంలో చకిలం అనిల్‌కుమా ర్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చకిలం వేణుగోపాల్‌రావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆకునూరు పాండురం గారావు, కార్యదర్శి భద్రంరాజు, కృష్ణప్రసాద్, చకిలం సంధ్యారాణి, గావుజీ హన్మంతరావు, సంతోష, శ్రీని వాసరావు పాల్గొన్నారు.

సుంకిశాల సేవకుడు.. మల్లారెడ్డి



సుంకిశాలలో నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయం



వలిగొండ(భువనగిరి) : యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన పైళ్ల మల్లారెడ్డి ఉద్యోగరీత్యా 1981లో నైజీరియా వెళ్లాడు. అక్కడ 1988 వరకు ఉన్నాడు. 1989లో అమెరికా వెళ్లి న్యూయార్క్‌లో స్థిరపడ్డాడు. ఆ సమయంలోనే తన సొంతూరికి సేవ చేయాలనే ఆలోచనతో 1997లో శ్రీ వేంకటేశ్వర సాంఘిక సంక్షేమ సేవా సమితి ఏర్పాటు చేశారు. అదేఏడాది స్వగ్రామంలో ఐదెకరాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయాన్ని నిర్మించాడు. 2005లో రూ.2కోట్లతో వలిగొండలో శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలను నిర్మించాడు. తాను చదువుకున్న పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో సుమారు కోటి రూపాయలతో శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాలను నిర్మించాడు. సుంకిశాలలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.3 లక్షలు, వలిగొండలో ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.6 లక్షలు, నలగొండ జిల్లా కేంద్రంలో పింగళి రాజబహద్దూర్ వెంకటరామిరెడ్డి వసతి గృహానికి రూ.5 లక్షలు, సూరదాస్ భవనానికి రూ.5 లక్షలు విరాళం అందించారు. హైదరాబాద్‌లో ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రికి రూ. 80 లక్షలు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిఏటా గ్రామంలో ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడమే కాకుండా గ్రామ అభివృద్ధిలో తనవంతు సహకారం అందిస్తున్నాడు.

పిల్లలందరూ చదువుకోవాలని..



అమీనాబాద్‌లోని ప్రాథమిక పాఠశాల

అనంతగిరి(కోదాడ) : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రామినేని వెంకటేశ్వర్లు ఉద్యోగరీత్యా 1997లో బ్రిటన్‌కు వెళ్లాడు. కుటుంబంతో సహా అక్కడే స్థిరపడ్డాడు. పుట్టిన ఊరిపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నాడు. అమీనాబాద్‌లోని పిల్లలందరూ చదువుకోవాలనే ఉద్దేశంతో గ్రామంలో మూడు వేల గజాల స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడంతో ప్రభుత్వం పాఠశాల భవనం నిర్మించింది. అదేవిధంగా పాఠశాలలో ఆడిటోరియం నిర్మాణానికి రూ1.5 లక్షలు విరాళంగా అందజేశాడు. అంతేకాకుండా ఏటా తన తండ్రి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు అందజేస్తున్నాడు. స్వగ్రామం, చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చాడు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాడు.



ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలి

గ్రామంలోని పేద విద్యార్థులకు సాయం చేయడం ఎంతో తృప్తినిచ్చింది. ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలనేది నా లక్ష్యం. పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగింది. విద్యార్థులల తల్లిదండ్రులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాబాయి గుర్వయ్య తోడ్పాటు మరువలేనిది. సాయం చేస్తేనే మానసిక ప్రశాంతత లభిస్తుంది.

- రామినేని వెంకటేశ్వరరావు,ఎన్ఆర్ఐ, అమీనాబాద్

విద్యా ప్రదాతలు

సాక్షి Weekend NRI 7
ఆదివారం | జనవరి | 7 | 2018

9న ప్రవాసీ భారతీయ దివస్

- విద్యాభివృద్ధికి కృషిచేస్తోన్న ఎన్ఆర్ఐలు
- పలు గ్రామాల్లో కళాశాలలు, పాఠశాలల నిర్మాణం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- అంతేకాకుండా గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు



వలిగొండలో పైళ్ల మల్లారెడ్డి నిర్మించిన శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల

అన్నిదానాల్లోకెల్ల విద్యాదానం గొప్పదంటారు.. వ్యక్తి ఉన్నతికి చదువే ఆయుధం అని గ్రహించిన ప్రవాస భారతీయులు పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. కన్న నేలను, పెరిగిన గ్రామాన్ని మరవకుండా, సుదూర ప్రాంతంలో ఎంతోఎత్తులో ఉన్నా తమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారు. పాఠశాల, కళాశాలల భవనాలను నిర్మించి, మౌలిక కల్పిస్తూ, విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నెల 9న ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉమ్మడి జిల్లాలోని ఎన్ఆర్ఐలపై ఈవారం వీకెండ్ స్పెషల్.

లాటా.. తెలుగు బాట



అమెరికాలో చిన్నారులకు పాఠాలు బోధిస్తున్న శ్రీధర్

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుడు సాతులూరి శ్రీధర్ అమెరికాలోని లాస్‌ఏంజెల్‌లో నివాసముంటున్నాడు. 14ఏళ్ల క్రితం ఉద్యోగరీత్యా వెళ్లిన శ్రీధర్ అక్కడే స్థిరపడ్డాడు. అక్కడ తెలుగు అసోసియేషన్‌ను స్థాపించి, వాటి కార్యకలాపాల నిర్వహణలో చురుకుగా పాల్గొంటున్నాడు. లాస్ ఏంజెల్‌లో తెలుగు అసోసియేషన్ (లాటా)కు రెండేళ్లు కార్యదర్శిగా పనిచేసిన ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పలువురు ప్రముఖులను అక్కడికి ఆహ్వానించారు. ప్రస్తుతం లాటా బోర్డ్ ఆఫ్ డైరక్టర్‌గా ఎన్నికై రెండేళ్లుగా పదవిలో కొనసాగుతున్నాడు.

పాఠశాల ఏర్పాటు..

లాస్ ఏంజెల్‌లో స్థిరపడిన తెలుగు వారి పిల్లలకు తెలుగు భాషను నేర్పేందుకు, వారు తెలుగులో పట్టు సాధించేందుకు పాఠశాలను స్థాపించాడు. వారాంతాలలో నిర్వహించే తరగతులకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుర్తింపు కూడా ఉంది. ఈ పాఠశాలలో కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు కూడా అందజేస్తుండడం గమనార్హం.

అభివృద్ధికి విరాళాలు

అమెరికాలోనే కాక తన సొంత ప్రాంతంలో కూడా శ్రీధర్ సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. అక్కడ నివాసముండే తన సోదరి, సోదరుడి ద్వారా ఈ ప్రాంతంలోని మేళ్లచెర్వు మండలం రాఘవాపురంలోని ఆలయం, నేరేడుచర్ల మండలం కల్లూరులో దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందజేశాడు. మున్ముందు తన శక్తి మేర మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని శ్రీధర్ తెలిపాడు.

మంచికంటి దాతృత్వం

చండూరు (మునుగోడు): చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన డాక్టర్ మంచికంటి లక్ష్మయ్య 1976లో అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. తను సంపాదించిన దానిలో కొంత గ్రామానికి ఖర్చు చేయాలనే ఆలోచన, ఆనాడు కుటుంబ సభ్యులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాడు. 2003లో తన నాయనమ్మ మంచికంటి గోపమ్మ స్మారకార్థం కోటి రూపాయలతో గ్రామంలో పాఠశాల భవనాన్ని, తండ్రి మంచికంటి యాదగిరి స్మారకార్థం రెండు కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించాడు. పాఠశాలను ప్రభుత్వానికి అప్పజెప్పగా, జూనియర్ కళాశాలను మంచికంటి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా నడుపుతున్నారు. తాజాగా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు.



విద్యార్థినికి ప్రోత్సాహకం అందజేస్తున్న లక్ష్మయ్య

ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు..

మంచికంటి నిర్మాణం చేసిన భవనంలోనే ప్రాథమిక, ఉన్నత, జూనియర్ కళాశాల నడుస్తోంది. ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించగా, 12 మంది విద్యావలంటీర్లను ట్రస్ట్ నియమించింది. ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు అంతా ఆంగ్ల మాధ్యమంలోనే ఉచితంగా బోధన చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉచిత బస్సుపాస్‌ల సౌకర్యం, జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రస్ట్ ద్వారానే ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నారు.

మెడిసిన్ చేయాలనుకునే వారికి చేయూత

మెడిసిన్ చేయాలనుకునే విద్యార్థులకు ట్రస్ట్ సహకారం అందిస్తుంది. ఇప్పటికే ఓ విద్యార్థిని మెడిసిన్ చదువుతుంది. మరో ముగ్గురు విద్యార్థులకు మెడిసిన్ కోసం కోచింగ్ ఇప్పిస్తున్నారు. పేద విద్యార్థులు మెడిసిన్ చేయాలనుకున్నవారు ట్రస్ట్‌ను సంప్రదిస్తే ఉచితంగా చదివించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాడు.

పేదవిద్యార్థులను ఆదుకునేందుకే..



పేదవిద్యార్థులకు ఉచిత విద్య అందించడమే అన్నయ్య లక్ష్యం. ఆయన ఆలోచన అంతా గ్రామ అభివృద్ధే. పేదలు చదువుకోవాలనే తపన ఉంది. ట్రస్ట్ బాధ్యతలు నాకు అప్పగించారు. అన్నయ్య లక్ష్యం అమలు చేయడానికి నా వంతు కృషిచేస్తున్నా.

- మంచికంటి వెంకటరమణ, ట్రస్ట్ డైరెక్టర్



- పుట్టి పెరిగిన ఊరి రుణం తీర్చుకుంటున్న ఎన్‌ఆర్‌ఐలు
- గ్రామాలను దత్తత తీసుకుని మౌలిక వసతుల కల్పన
- స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి అనాథలు, పేదలకు సాయం
- ఆదర్శంగా నిలుస్తోన్న ఉమ్మడి జిల్లాలోని ప్రవాస భారతీయులు

‘జననీ జన్మభూమిశ్చ స్వర
జిల్లాలోని ప్రవాస భారతీ
మరిచిపోకుండా గ్రామాల
వెనకబడిన గ్రామాలు, త
న్నారు. ఈనెల 9న ప్రవాస
ఎన్‌ఆర్‌ఐలపై ఈ వారం

సేవా కార్యక్రమాల్లో పాస్


పెంచికల్‌దిన్నెలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

నేరేడుచర్ల(హుజూర్‌నగర్): నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు అరిబండి శ్యాంప్రసాద్ (అమెరికా), పారుపల్లి జ్యోతి (అమెరికా), నరజాల రవికుమార్ (సింగపూర్), సాయి(అమెరికా)లు తమ సొంతూరికి సేవ చేయాలనే తపనతో ‘పాస్’ స్వచ్ఛంద సంస్థను (పెంచికల్‌దిన్నె అసోసియేషన్ ఫర్ సోషల్ సర్వీస్) 2016లో ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్, కంప్యూటర్ పాఠాలు బోధించే టీచర్, స్కూల్ వాచ్‌మన్‌ను ఏర్పాటు చేశారు. అలాగే ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సోలార్ ప్లాంట్, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారానికి లక్ష రూపాయలు కేటాయించారు. ఇవేకాకుండా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్‌కు అవసరమయ్యే పరికరాలను విరాళంగా ఇచ్చారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాల వేదికకు 10 కుంటల స్థలాన్ని కొనుగోలు చేయడమే కాకుండా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షల రూపాయలు అందజేశారు. ఇవే కాకుండా గ్రామంలో చాలా సేవా కార్యక్రమాలు చేపట్టారు.

స్ఫూర్తిదాయకంగా నిలిచారు



సొంత గ్రామ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు అందిస్తున్న చేయూత స్ఫూర్తిదాయకం. వారి సేవలు మరువలేనివి. సొంత ఊరిపై మమకారంతో పాఠశాల, హాస్పిటల్, దేవాలయం, గ్రంథాలయం, శ్మశాన వాటికలకు విరాళాలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ముందు ముందు ఎన్‌ఆర్‌ఐల సహకారంతో గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం.

– సుంకరి క్రాంతికుమార్, సర్పంచ్, పెంచికల్‌దిన్నె

ఎల్లప్పుడు సహకరిస్తాం



గ్రామాభివృద్ధికి పాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్లప్పుడు సహకారం అందిస్తాం. గ్రామంలో పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు తమ సంస్థ ద్వారా అనేక నిధులు వెచ్చించాం. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకారాన్ని అందించాం. గ్రామంలోని పేదల అభ్యున్నతికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం.

– పారుపల్లి జ్యోతి, ఎన్‌ఆర్‌ఐ, అమెరికా

జన్మభూమి సేవలో..

- పేదవిద్యార్థులకు అండగా నిలుస్తోన్న శ్రీనాథ్‌రెడ్డి

గుర్రంపోడు(నాగార్జునసాగర్) : నార్త్ కెరోలియన్‌లో నివసిస్తున్న గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు గట్టుపల్లి శ్రీనాథ్ రెడ్డి జన్మభూమిపై మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. చదువు ప్రాముఖ్యాన్ని ప్రతి విద్యార్థి పాఠశాల దశలోనే గుర్తించి కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందని, అలాంటి చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదని పేదవిద్యార్థులకు అండగా నిలుస్తున్నాడు.. శ్రీనాథ్‌రెడ్డి. తేనెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతుల్లో ఆల్ రౌండ్ ప్రతిభ చూపిన ముగ్గురి విద్యార్థులను ఎంపిక చేసి ఏటా రూ.20 వేలు నగదు బహుమతులు అందజేస్తున్నాడు. పేద విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడే వారికి కూడా తన శక్తి మేరకు సాయం అందిస్తున్నాడు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తూ యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాడు. గ్రామ పాఠశాలతోపాటు, గుర్రంపోడు మోడల్ స్కూల్‌లో ఉచితంగా యోగా తరగతులు, కరాటే తరగతులు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నుంచి పుట్టిన ప్రతి ఆడపిల్ల గుర్తుగా రెండు ఎర్రచందనం మొక్కలను వారి తల్లిదండ్రులకు అందించి చెట్టు పెరిగే 20 ఏళ్ల నాటికి ఆ డబ్బు పెళ్లి అవసరాలకు ఉపయోగపడేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని శ్రీనాథ్ తెలిపారు.

ఎన్‌ఆర్‌ఐ సాయం అభినందనీయం



ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐ శ్రీనాథ్‌రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయం. పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచిన ఎన్‌ఆర్‌ఐ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు. భవిష్యత్‌లో ఎలాంటి అవసరమొచ్చినా సహాయ పడతామనే భరోసా కల్పించారు. చదువులో పేద విద్యార్థులను ప్రోత్సహించడం ప్రశంసనీయం.

– బద్రీనారాయణ, హెచ్‌ఎం, తేనెపల్లి ఉన్నత పాఠశాల




గట్టుపల్లి శ్రీనాథ్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ

తేనెపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు

15 ఏళ్లుగా స్ప్రెడ్ సే

స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న

సూర్యాపేటరూరల్: సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పటేల్ శ్రీధర్ రెడ్డి 2003లో స్ప్రెడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులు నిర్మించడం, బెంచీలను ఉచితంగా అందజేశారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మహిళలకు కుట్టుశిక్షణ ఇప్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు.

చేపట్టిన సేవా కార్యక్రమాలు..

- సూర్యాపేట నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటి వరకు సుమారు 100కు పైగా అదనపు తరగతి గదుల నిర్మాణం.
- సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి ఆర్థికసాయం.
- బాలెంల ఉన్నత పాఠశాలలో ఆట స్థలానికి రెండెకరాల స్థలం విరాళం. అదేవిధంగా గ్రామంలోని రెండు పాఠశాలలకు 25 కంప్యూటర్లు, కంప్యూటర్ విద్య బోధించుటకు ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించాడు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యావలంటర్లను నియమించారు.
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బాలెంల పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు మూడు ప్రొజెక్టర్లు, మూడు ల్యాప్‌టాప్‌లు, మూడు స్పీకర్లు అందజేశారు.
- విద్యార్థినులకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించేందుకు 10 కుట్టుమిషన్లు ఏర్పాటు చేసి కుట్టుశిక్షణ ఇప్పిస్తున్నారు.
- అనాథ పిల్లలకు బాలెంల గ్రామంలో స్ప్రెడ్ హాస్టల్ ఏర్పాటు చేశార
- గ్రామాల్లో ప్యూరిఫైడ్ వ
- అదేవిధంగా మహిళలక కల్పించేందుకు కుట్టుశిక్ష శిక్షణతో పాటు మరికొన క్రమాలు సంస్థ ద్వారా


బాలెంల ఉన్నత పాఠశాలలో టైలరింగ్ నేర్చుకుంటున్న బాలికలు

కంప్యూటర్ విద్య నేర్చుకుంటున్న విద్యార్థ



సమాజ సేవ.. ఆయన తోవ



ఆలేరు ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న దొంతిరి శ్రీధర్‌రెడ్డి

ఆలేరు: ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన దొంతిరి శ్రీధర్‌రెడ్డి గతంలో అమెరికాలో ఉద్యోగం చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. జన్మభూమిని మరచిపోకుండా పుట్టిన ఊరికి ఏదైనా చేయాలనే తపనతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. తాను సంపాదించిన దానిలో కొంతమేర పలు సామాజిక సేవ కార్యక్రమాలకు ఉపయోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. 2006లో డీఎస్ఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. 2014లో ఆలేరుకు చెందిన లక్ష్మణ్ అనే యువకుడు రైలు ప్రమాదంలో చేతివేళ్లను కోల్పోయాడు. దీంతో జీవనాధారం కరువైంది. విషయం తెలుసుకున్న శ్రీధర్‌రెడ్డి అతనికి ఉపాధి కల్పించేందుకు రూ.లక్షతో ఆటో కొనుగోలు చేసి యువకుడికి అందజేశాడు.

ఎన్నో సేవా కార్యక్రమాలు

- 2008లో ఆలేరు నియోజకవర్గంలో సుమారు లక్ష మొక్కలను రోడ్లకు ఇరువైపులా, పాఠశాలల్లో నాటారు.
- ప్రతియేటా 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తున్నారు.
- అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించేదుకు ఉపకార వేతనాలు అందిస్తున్నారు.
- జిల్లావ్యాప్తంగా ఫ్లోరోసిస్‌పై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు.
- జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఎంతో సంతృప్తిగా ఉంది..



స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తున్నా. సమాజం మనకు ఏమీ ఇచ్చింది అని కాకుండా, మనం ఏమీ ఇచ్చాం అన్నదే కావాలి. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మనిషి పురోభివృద్ధి సాధిస్తారనే నమ్మకం ఉంది. సేవలను అందించడం ద్వారా ఎంతో సంతృప్తి కలుగుతుంది. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటూ అన్ని గ్రామాలు ప్రగతి పథంలో ఉంటాయి.

- దొంతిరి శ్రీధర్‌రెడ్డి, డీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

రూ.10 లక్షలు వెచ్చించి..

సొంతూరు ఆరెగూడెంలో సుమారు రూ.15ఏళ్ల క్రితం పది లక్షలు వెచ్చించి రామాలయం నిర్మించాడు. దేవాలయం నిర్మించాలన్న తన కోరిక నిమిత్తం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని నిర్మించాడు. ఇందుకు సంబంధించి స్థలం సైతం తానే కొనుగోలు చేశాడు. ఈయన నిర్మాణం చేయించిన ఆలయం ప్రస్తుతం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ అభివృద్ధికి విరాళం కూడా అందజేస్తాడు.

...గ్గాదపీ గరీయసీ' అనే మాటను స్ఫూర్తిగా తీసుకున్నారు.. ఉమ్మడి
...యులు. విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన ఊరు, చదువుకున్న బడిని
...అభివృద్ధిలో తమ వంతు పాలు పంచుకుంటున్నారు. అభివృద్ధిలో
...ండాలు, పాఠశాలలను దత్తత తీసుకుని మౌలిక వసతులు కల్పిస్తు
...సీ భారతీయ దివస్ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న
...వీకెండ్ స్పెషల్.

...సేవలు

...పటేల్ శ్రీధర్‌రెడ్డి

...ు.
...వాటర్ ప్లాంట్ల ఏర్పాటు.
...స్వయం ఉపాధి
...క్షణ కేంద్రాల ఏర్పాటు,
...న్ని సామాజిక సేవా కార్య
...చేపడుతున్నారు.



...ర్థులు

ఇంజనీరింగ్ పూర్తి చేశా..



పటేల్ శ్రీధర్‌రెడ్డి నెలకొల్పిన స్ప్రెడ్ సంస్థ ద్వారా సాయం పొంది నేను ఇంజనీరింగ్ పూర్తి చేశాను. ఎందరో నాలాంటి పేద పిల్లలకు ఉచిత వసతితో కూడిన విద్యను అందిస్తూ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్నాడు. ఆయన సేవలు మరువలేనివి.

- ఆవుల ప్రసాద్, బాలెంల

'కార్పొరేట్'కు దీటుగా విద్య



బాలెంల పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా. విద్యారంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే స్ప్రెడ్ ఇండియా సంస్థను 2003లో ఏర్పాటు చేశాం. 75 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విధంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. అభివృద్ధి చెందిన దేశాల్లో 75 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలకే వెళ్తారు. పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవిధంగా చట్టం తేవాలి.

- పటేల్ శ్రీధర్‌రెడ్డి, స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్

రెండు గ్రామాల దత్తత

- విస్తృత సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జైపాల్‌రెడ్డి



జైపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న గిరిజనులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు సాముల జైపాల్‌రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడి పోయాడు. మొదటగా ఉత్తర అమెరికా తెలుగు సమితిలో కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఉమ్మడి రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాడు. అందులో భాగంగా 2015 డిసెంబర్ 25న తన స్వగ్రామమైన వేపలసింగారంలో 25 మంది ప్రత్యేక వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వేలాది మందికి వైద్యం చేయించాడు. స్థానిక యువతను విద్య, ఉపాధి రంగాల్లో కూడా ప్రోత్సహించడం, నిరుపేదలకు సాయమందించడానికి తరచు గ్రామానికి వస్తుంటాడు. అందులో భాగంగా తన స్వగ్రామమైన వేపలసింగారం, కోదాడ మండలం బీక్యాతండా, మఠంపల్లి మండలం అవిరేణికుంట తండాలను దత్తత తీసుకుంటున్నట్లు గతేడాది డిసెంబర్ 24న ప్రకటించాడు. ఈ ఏడాది మే నుంచి అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.

సొంతూరికి సేవ చేయాలని..



ఆరెగూడెంలో జనార్దన్‌రెడ్డి నిర్మించిన రామాలయం



చౌటుప్పల్(మునుగోడు) : చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన మునగాల జనార్దన్‌రెడ్డి దశాబ్దాల క్రితమే అమెరికాకు వెళ్లాడు. అక్కడే ప్రముఖ వైద్యుడిగా స్థిరపడ్డాడు. అక్కడే ఉద్యోగ విరమణ పొందాడు. ఆయన ముగ్గురు కుమార్తెలు అక్కడే స్థిరపడ్డారు. ఈయన మాత్రం సమయం చిక్కినప్పుడల్లా రెండు మూడేళ్లకోసారి సొంతూరికి వచ్చి సేవా కార్యక్రమాలు చేపడుతుంటాడు. ఒక్కోసారి తన భార్య కస్తూరిని సైతం తీసుకొస్తాడు. శ్రీరామనవమి వేడుకల సమయంలో ఇక్కడకు చేరుకుంటారు. ఉత్సవాల నిర్వహణకు తనవంతు సాయం అందిస్తుంటాడు. అమెరికాలో ఉన్నా తరచుగా ఇక్కడివారి యోగక్షేమాలు తెలుసుకుంటారు. ఏది ఏమైనా అమెరికాలో ఉండి సొంత ఊరికి సేవ చేయడం అభినందనీయమని పలువురు కీర్తిస్తున్నారు.

ఎస్ఎంబీ ట్రస్ట్ ద్వారా..

పెద్దఅడిశర్లపల్లి(దేవరకొండ): పీఏపల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రాములు, సుశీల దంపతులు 45ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. సెయింట్ లూయిస్ సిటీలో బీజేసీ హాస్పిటల్‌లో సేవలందిస్తున్నారు. ఈ దంపతులు తన తల్లిదండ్రులు సముద్రాల మల్లయ్య, బంగారమ్మ పేరు మీద ఎస్ఎంబీటీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి తన స్వగ్రామానికి చేయుతనందిస్తున్నారు. గ్రామంలో శ్రీ కోదండరామాలయ దేవస్థానం నిర్మాణానికి రూ. 2.5లక్షల విరాళం, ఆలయ పూజారికి నెలకు రూ.8వేల వేతనం, ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, గుడిపల్లి ఎక్స్ రోడ్డు వద్ద తల్లిదండ్రుల పేరు మీద మరో ప్రయాణికుల ప్రాంగణం, జెడ్పీహెచ్ఎస్‌లో మొక్కలకు 200 ట్రీ గార్డ్స్, విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ అందించారు. అంతేకాకుండా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేల నగదు పురస్కారం అందించేందుకు ముందుకొచ్చారు.



గుడిపల్లిలో తాము నిర్మించిన కోదండరామాలయంలో సముద్రాల రాములు, సుశీల

ఎన్నారైల గ్రామం.. 'సిద్ధాపురం'

- ఒకే గ్రామం నుంచి 25 మంది అమెరికాలో..
- గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ


గ్రామంలో నిర్మించిన రామాలయం

ఆత్మకూరు(ఎం)(ఆలేరు) : ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీ పరిధి సిద్ధాపురం గ్రామంలో సుమారు 350 మంది జనాభా వరకు ఉంటుంది. ఇందులో సుమారు 25 మంది వరకు అమెరికాలో స్థిర పడ్డారు. ఎన్‌ఆర్‌ఐలు అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ సేవా కార్యక్రమా లు చేపడుతుంటారు. వీరిలో ఏనుగు కొండల్‌రెడ్డి, రామలక్ష్మారెడ్డి, రామ కృష్ణారెడ్డిలు సిద్ధాపురం నుంచి ఆత్మకూరు(ఎం) వరకు మట్టిరోడ్డును నిర్మించారు. ప్రస్తుతం అది బీటీ రోడ్డుగా మారింది. ఎన్నారైలతో పాటు హైదరాబాద్‌లో స్థిరపడిన యువకులు సుమారు రూ.60లక్షలు సేకరించి రామాలయాన్ని నిర్మించారు. ప్రతి సంవత్సరం ఈ గ్రామంలో శ్రీరామన వమి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు.

దయాహృదయుడు.. మధుసూదన్‌రెడ్డి


మర్రిగూడలో నిర్మించిన గ్రామభారతి కార్యాలయం

మర్రిగూడ(మునుగోడు) : నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలకేంద్రానికి చెందిన గుమ్మకొండ మధుసూదన్‌రెడ్డి 30 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. తనకు జన్మనిచ్చిన ఊరికి ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో తనకు వార సత్వంగా వచ్చిన 20 ఎక రాల 7 గుంటల భూమిని 1990లో తండ్రి గుమ్మకొండ రంగారెడ్డి జ్ఞాపకార్థం ఆనాథ విద్యార్థుల ఆశ్రమం, గ్రామభారతి ఏర్పాటుకు ఉచితంగా అందజే శాడు. దీంతోపాటు మండల కేంద్రంలోని తమ ఇంటి స్థలాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి దానంగా ఇచ్చాడు. అంతేకాకుండా ప్రతి ఏడాది మర్రిగూడకు వస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నాడు. డిజిటల్ పాఠాల బోధనకు గాను గత నెలలో మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు రూ.2.5 లక్షలతో కంప్యూటర్, ప్రొజెక్టర్‌ను బహూకరించాడు.



పుట్టిన ఊరికి సేవ చేయాలని..

మనం ఏ దేశంలో ఉన్నా కన్న ఊరిని మర్చిపోవద్దు. అందుకే నా తండ్రి గుమ్మకొండ రంగారెడ్డి జ్ఞాప కార్థం గ్రామభారతి ఏర్పాటుకు భూమిని, గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు కోసం మా ఇంటి స్థలాన్ని దానం చేశా. భవిష్యత్‌లో మరిన్ని సామా జిక సేవా కార్యక్రమాలు చేపడతా.

- గుమ్మకొండ మధుసూదన్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ

సేవలో.. సుధీర్

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎన్‌ఆర్‌ఐ ప్రయత్నం
- అమెరికాలో సత్ఫలితాలు సాధించిన కార్యక్రమం ఇక్కడ అమలుకు యత్నం
- ఫ్లోరోసిస్ వైద్యశాల కోసం పోరాటం


మర్రిగూడలో ఫ్లోరోసిస్ బాధితుడితో మాట్లాడుతున్న సుధీర్ జలగం (ఫైల్)

కోదాడ :

అమెరికాలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి కారణం అక్కడ అమలు అవుతున్న కార్యక్రమం 'టీ విత్ హెడ్‌మాస్టర్'. నెలలో ఒక రోజు సాయంత్రం పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు పిల్లల తల్లిదండ్రులను పాఠ శాలకు పిలిచి ఒక కప్పు టీ ఇచ్చి వారితో మాట్లాడడం ఈ కార్యక్రమ ఉద్దేశం. దీని వల్ల మంచి ఫలితాలు ఉంటాయని భావించిన ఓ ప్రవాస భారతీయుడు మనదేశంలో కూడా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని తపన పడుతున్నాడు. నెలలో ఒకరోజు సాయంత్రం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమైతే సత్ఫలితాలు ఉంటాయంటున్నాడు.. ఆయనే కోదాడ మండ లం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు సుధీర్ జలగం.

విద్యాశాఖ మంత్రికి వినతి..

ఈ కార్యక్రమ ఉద్దేశం, వాటి వల్ల కలిగే ఫలితాలపై ఓ రిపోర్టును తయారు చేసిన సుధీర్ రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని కలిసి అందించాడు. దానిని పరిశీలించిన మంత్రి చాలా మంచి కార్యక్రమ మని, తప్పకుండా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేయడానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.

ఫ్లోరోసిస్ వైద్యశాల ఏర్పాటుపై అలుపెరగని పోరాటం

నల్లగొండ జిల్లాలో 10 వేల మంది ఫ్లోరోసిస్ బాధితలకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్ వద్ద 100 పడకల ఫ్లోరోసిస్ వైదశాలను మంజూరు చేసింది. దీని కోసం రూ.100 కోట్లు కేటాయించినట్టు కూడా ప్రకటించారు. కానీ అది నేటికీ కార్య రూపం దాల్చలేదు. దీనిపై ఇటీవలే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.



గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన నాకు ఇక్కడి పరిస్థితు లపై పూర్తి అవగాహన ఉంది. కోదాడ ప్రాంతంలో ఉన్న సమస్యలను వార్త పత్రికల్లో చూస్తున్న నేను వాటి పరిష్కారం కోసం

మాతృదేశానికి సేవ చేయాలన్నదే లక్ష్యం

మంత్రులకు అనేక విజ్ఞప్తులు చేశాను. అమెరికాలో టీ విత్ హెడ్ మాస్టర్ కార్య క్రమం మంచి ఫలితాలను ఇస్తుంది. ఇక్కడ కూడా అమలు చేస్తే బాగుంటుంది. ఫ్లోరోసిస్ బాధితుల కోసం వైద్యశాల మంజూరు కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నాం.

- సుధీర్ జలగం

విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐ చేయూత

కాల్వపల్లి ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న ఆదిత్య


దాత ఆదిత్యను సన్మానిస్తున్న గ్రామస్తులు(ఫైల్)

రాజాపేట(ఆలేరు) : యాదగిరిగుట్టకు చెందిన ప్రవాస భారతీయుడు గౌలికార్ ఆదిత్య అమెరికాలో వ్యాపారం చేస్తున్నాడు. రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామ సర్పంచ్ గుంటి కృష్ణతో ఉన్న పరిచయంతో ప్రాథమిక పాఠశా లను దత్తత తీసుకున్నాడు. ఆదిత్య తన తండ్రి నర్సింగ్‌రాజు సహకారంతో పాఠశాలకు నూతన రంగులు వేయించి గోడలపై స్ఫూర్తిదాయక నాయ కుల చిత్రపటాలు ఏర్పాటు చేయించాడు. విద్యార్థులకు పలుమార్లు నోట్‌పుస్తకాలు, స్టేషనరీ, బ్యాగులు, దుస్తులు, క్రీడా సామగ్రి, బల్లలు అందజేశాడు. నిరుపేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న ఆదిత్యను గ్రామ సర్పంచ్ గుంటి కృష్ణ, ప్రధానోపాధ్యాయలు సంధ్యారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.

పేద మహిళలు, విద్యార్థులకు ఆసరాగా..


పోచం నారాయణ


టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

మోత్కూరు(ఆలేరు):

మోత్కూరుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ పోచం నారాయణ మండల కేంద్రంలోని అంగడిబజార్ లోని తన సొంత ఇంట్లో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం 2010లో ఏర్పాటుచేశారు. 10 కుట్టుమిషన్లు ఏర్పాటు చేసి ఒక శిక్షకురాలిని నియమించాడు. ప్రస్తుతం 22 కుట్టుమిషన్లతో ఈ శిక్షణ కేంద్రం నడుస్తోంది. ఇలా సంవత్సరానికి 4 బ్యాచ్‌ల చొప్పున శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 600 మంది మహిళలు ఉచిత కుట్టు శిక్షణ పొందారు. అంతేకాకుండా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యా ర్థులకు ఆర్థిక ప్రోత్సా హకాలు అందజేస్తున్నారు. అంతేకాకుండా పూర్వ విద్యార్థుల సంఘం అధ్య క్షుడిగా ఉంటూ పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నాడు.


పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేస్తున్న నారాయణ

లైబ్రరీకి లైఫ్..

నిడమనూరు(నాగార్జునసాగర్): పెద్దవూర మండలం పులి చర్ల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి నిడమనూరు మండల శాఖా గ్రంథాలయానికి చేయూతనందించాడు. గ్రంథాల యంలో సౌకర్యాల కల్పనకు రూ.రెండు లక్షలు విరాళంగా ఇచ్చారు. దీంతో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం నేడు కళకళలాడుతుంది. ఆయన తండ్రి గడ్డంపల్లిరామనర్సింహారెడ్డి (జీఆర్‌ఆర్)ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


నిడమనూరులోని శాఖా గ్రంథాలయం

సేవలో భాగంగానే..



సమాజసేవలో భాగంగానే గ్రంథాలయా నికి నిధులు సమకూర్చాను. స్థానికులు సహకరిస్తే సంబంధిత శాఖ వ్యక్తులు, ప్రముఖుల నుంచి మరిన్ని నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తా.

- గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ



కవర్లతో పంటకు రక్షణ

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఓ..రైతు తమ పంట పొలాలపై పక్షులు వాలకుండా ప్లాస్టిక్ కవర్లు,బాటిల్స్‌తో తోరణాలుగా కట్టాడు. దీంతో గాలివాటానికి అవి చేసే చప్పుడుకు పక్షులు భయపడి పారిపోతున్నాయి. దీన్ని చూసిన ప్రతివారు రైతు ఐడియా భేష్ అని అంటున్నారు.

– ఆత్మకూరు(ఎం) (ఆలేరు)

స్త్రీనిధి రుణాలు సకాలంలో అందించాలి

నూతనకల్(తుంగతుర్తి) : స్త్రీ నిధి రుణాలను సకాలంలో అందించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి మండలాలకు చెందిన మండల సమాఖ్య, వెలుగు సీసీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామానికి రూ.30లక్షలు స్త్రీ నిధి ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ నిధి రుణాలను మార్చి 30లోగా పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్త్రీనిధి జిల్లా మేనేజర్ ఆనంద్, శోభారాణి, ఏపీఎం కర్ణాకర్, మండల సమాఖ్య సభ్యులు స్వప్న, యమున, వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ వెంకటరమణ

ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి : ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్, 2018 డైరీలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తంగెళ్ల జితేందర్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకటేశ్వర్లు, మల్లయ్య, ఎంపీపీ కొమ్మినేని సతీష్, జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, అశోక్‌రెడ్డి, సురసుర కృష్ణ, రాములు, లక్ష్మణ్‌రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్

రాజ్యాధికారానికి పోరాడాలి

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : అణగారిన వర్గాలు రాజ్యాధికారం వైపు పయనించాలని పూలే, అంబేద్కర్ జాతర రాష్ట్ర అధ్యక్షుడు, టీ మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రభంజన్ యాదవ్ అన్నారు. జనవరి 3న టీ మాస్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర శనివారం సాయంత్రం పట్టణంలోని రైతుబజార్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 93 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీలు మహనీయులైన పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు కదలాలన్నారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా చైర్మన్ వసంత సత్యనారాయణ, టీమాస్ నాయకులు మేకపోతుల నరేందర్ గౌడ్, ములకలపల్లి రాములు, మల్లు లక్ష్మి, దీరావత్ రవినాయక్, సట్టు నాగయ్య, మట్టిపల్లి సైదులు, కోట గోపి, మల్లు నాగార్జున్‌రెడ్డి, ఖాలేద్ హమ్మద్, చిన్న శ్రీరాములు, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

భానుపురి వెబ్‌సైట్ ప్రారంభం

భానుపురి(సూర్యాపేట): పట్టణంలోని వాణిజ్య, వ్యాపార, విద్యతో పాటు అన్ని రకాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు భానుపురి వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నట్లు స్ప్రెడ్ ఇండియా వ్యవస్థాపకులు పటేల్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెబ్‌సైట్‌లో పట్టణానికి సంబంధించి పూర్తి సమాచారం పొందుపర్చామని, వ్యాపారులు, ప్రజలు తమకు కావాల్సిన ఏ సమాచారాన్ని అయినా ఈ వెబ్‌సైట్‌లో తెలుసుకునే వీలుందన్నారు. రానున్న రోజుల్లో వెబ్‌సైట్ ద్వారానే ఆర్డర్లు, అమ్మకాలు జరిగేలా చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల చరిత్ర, సమాచారం త్వరలోనే పొందుపర్చి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, పిల్లల రమేష్‌నాయుడు, పాలడుగు పరశురాములు, తాడూరి లింగయ్య, శ్రీనివాస్‌నాయుడు, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, మామిడి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న పటేల్ శ్రీధర్‌రెడ్డి

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పెన్‌పహాడ్(సూర్యాపేట) : టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల రవికుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టీపీటీఎఫ్ ముందుండి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి శ్రీనివాస్, ఆనందం జ్ఞానభాస్కర్, మండల నాయకులు తన్నీరు రమేష్, కె. సత్యనారాయణరెడ్డి, సతీష్, రాంరెడ్డి, పి. వినయ్‌కుమార్, ఎలిజబెత్, ప్రిస్కిల్లా, కవిత పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

సూర్యాపేటరూరల్ : విద్యాభివృద్ధికి స్ప్రెడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటనర్సమ్మ అన్నారు. శనివారం బాలెంల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓకు జిల్లా విద్యాశాఖాకార్యాలయ అవసర నిమిత్తం స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా రూ.70 వేల విలువైన ప్రొజెక్టర్, ల్యాప్‌టాప్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం స్ప్రెడ్ సంస్థ హాస్టల్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఐతగోని శ్రీనువాస్‌గౌడ్, స్ప్రెడ్ హాస్టల్ ఇన్‌చార్జ్ ఆవుల ప్రసాద్, హాస్టల్ లేడీ వార్డెన్ సంధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్‌ను అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

ప్రజల్లో వ్యతిరేకతతోనే ప్రభుత్వం సర్వే

తిరుమలగిరి(తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ వ్యతిరేకత ఎలా ఉందోనని రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయించుకుంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు అన్నారు. శనివారం తిరుమలగిరిలో నిర్వహించిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల పాలనలో ఏ వర్గానికి మేలు చేయలేదని ఆరోపించారు. 24 గంటల విద్యుత్ అవసరం లేకున్నా ప్రభుత్వం ఇస్తుందని విమర్శించారు. రైతులకు నాణ్యమైన 12 గంటల విద్యుత్‌ను అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కడెం లింగయ్య, సీహెచ్.లక్ష్మి, ఎర్ర గణేష్, నగేష్, నాగరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసవానికి వచ్చిన మహిళ మృతి

కోదాడ/సూర్యాపేట క్రైం :: పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో శనివారం డెలివరీకి వచ్చిన ఓ మహిళ ప్రసవ సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో వైద్యులు ఆమెను నార్కెట్‌పల్లి కామినేని వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందింది. అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు తన కూతురు నిఖితను డెలివరీ కోసం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. ఉదయం డెలివరీ కోసం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. ఆమె పరిస్థితి విషయంగా ఉండడంతో నార్కట్‌పల్లికి తరలించారు. కాగా మృతురాలి బంధువులు కోదాడ వైద్యశాలలో మత్తు వైద్యుడు అధిక మోతాదులో మత్తు మందు ఇవ్వడంతోనే తమ బిడ్డ మరణించిందని ఆరోపించారు.



బంధువులతో మాట్లాడుతున్న డీఎస్పీ

‘పేట’ ఏరియాలో ఎందుకంటూ ఆందోళన..

విషయాన్ని తెలుసుకున్న కోదాడ పోలీసులు హుటాహుటినా నార్కట్‌పల్లికి చేరుకున్నారు. అయితే పోలీసులు ముందుగానే సమాచారం తెలుసుకొని రావాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం మృతిచెందిన నిఖితను 3 గంటల ప్రాంతంలో సూర్యాపేట ఏరియాస్పత్రికి తీసుకొచ్చారు. నిఖిత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో అంతుపట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా కోదాడ ఏరియాస్పత్రి వైద్యులు చేసిన తప్పిదం వలనే నిఖిత మృతిచెందిందని.. అక్కడే పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టారు. సూర్యాపేట ఏరియాస్పత్రిలో పోస్టుమార్టం ఎందుకు చేయిస్తున్నారో సమాధానం చెప్పాలని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల తీరుపై బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఏరియాస్పత్రిలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో సూర్యాపేట డీఎస్పీ నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను చక్కదిద్దారు. అనంతరం బంధువులతో మాట్లాడి నిఖిత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

వైద్యులపై కేసు నమోదు..

నిఖితకు ఎక్కువ మోతాదులో మత్తుమందు ఇచ్చిన వైద్యులు నరేష్, సుమతిలపై బంధువుల ఫిర్యాదు మేరకు కోదాడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన అక్కడి ఎస్‌ఐ పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

నడిగూడెం(కోదాడ) : మండల కేంద్రంలోని రామాలయం ఎదుట ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె.సతీష్ వర్మను డీఈఓ వెంకటనర్సమ్మ సస్పెన్షన్ చేసినట్లు మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ తెలిపారు. శనివారం ఆయన ఎమ్మార్సీ కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. సంబంధిత ఉపాధ్యాయుడు నిత్యం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని, పలుమార్లు హెచ్చరించినా మార్పు రాకపోవడంతో డీఈఓ సస్పెన్షన్ ఉత్వర్వులు జారీ చేసినట్లు తెలిపారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే ఎలాంటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వెండితెర



హలో : నవ్య
ఎంసీఏ : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
2 కంట్రీస్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్టీఆర్)

‘మంద కృష్ణ అరెస్ట్ సరికాదు’

భానుపురి(సూర్యాపేట) : ప్రజాస్వామ్యబద్ధంగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణమా దిగను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతల పాటి చినశ్రీరాములుమాదిగ, యాతాకుల రాజయ్య మాదిగలు అన్నారు. శనివారం మందకృష్ణ అరె స్టును నిరసిస్తూ జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమాలతోనే సాధించుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బోడ శ్రీరాములుమాది గ, ముల్కలపెల్లి రవిమాదిగ, గ్యార కనకయ్య, బొజ్జ సైదులు, మారపల్లి సావిత్ర, నాగేశ్వరి, సుజాత, పల్లెల హుస్సేన్, సూరారపు జానయ్య, పుట్టల మల్లేష్, చంద్రశేఖర్, సతీష్, కుమార్, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

Zone Guide

8న ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి(సూర్యాపేట) : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో శ్రీమహాలక్ష్మీ కంటి ఆస్పత్రి హైదరాబాద్ సహకారంతో లక్ష్మీనివాస్ రెసిడెన్సీ వర్దెల్లి శ్రీహరి అపార్ట్‌మెంట్‌లో ఈనెల 8వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వర్దెల్లి మల్లయ్య, బెడద సోమయ్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారికి హైదరాబాద్‌లో హెల్త్‌కార్డు ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి హెల్త్‌కార్డులను తీసుకుని రావాలని సూచించారు.

నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

సూర్యాపేటరూరల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా సోలిపేట గ్రామంలో ఈ నెల 7 నుంచి 15 వరకు స్వర్గీయ బీరవోలు సంజీవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత బీరవోలు సుశీలమ్మ సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనదలిచిన వారు సెల్ : 95550462461. 9705409015, 9951312127,8897888582 ను సంప్రదించి టీంల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

శివారు ప్రాంతాలను పట్టించుకోని పాలకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పట్టణానికి దూరంగా ఉన్న శివారు ప్రాంతాల అభివృద్ధిని పాలకులు పట్టించుకోవడం లేదని టీ మాస్ జిల్లా చైర్మన్ వసంత సత్యనారాయణ పిళ్లై, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కోట గోపిలు అన్నారు. ప్రజా సమస్యలపై సర్వేలో భాగంగా పట్టణంలోని 14వ వార్డులో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకాలనీ శాంతినగర్ ప్రాంతాలలో సర్వే నిర్వహించిన నాయకులు మాట్లాడుతూ పట్టణానికి దూరంగా ఉన్న ప్రాంతాలలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కంచుకొమ్ముల వెంకటేశ్వర్లు, పచ్చిమట్ల పెంటయ్య, బోళ్లవెంకటరెడ్డి, యాదగిరి, నాగార్జున్, భాస్కర్ పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

భానుపురి(సూర్యాపేట) : ఈనెల 12న జాన్‌పహాడ్‌లో జరిగే లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యానాయక్ అన్నారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బానావత్ సైదానాయక్, మంగ్యానాయక్, నాగేందర్‌నాయక్, చత్రునాయక్, శినాయక్, నాగునాయక్, బోగ్యానాయక్ పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన

సూర్యాపేటటౌన్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో టీవీఎస్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మర్యాద ప్రవీణ్, శ్రీకాంత్, సాయి, మోహన్, మధు, రమేష్, గణేష్, రవి పాల్గొన్నారు.

శ్రీకాంత్ ఆశయ సాధనకు కృషి

ఆత్మకూర్(ఎస్) : బహుజన రాజ్యం కోసం నిరంతరం తపించిన ఆకారపు శ్రీకాంత్‌యాదవ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. శ్రీకాంత్ యాదవ్ వర్ధంతి సందర్భంగా నెమ్మికల్‌లో ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్, హరీష్, బాల్నె వెంకటేష్, మహేష్, సాయి, మహేష్ ఉన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చివ్వెంల : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) క్యాలెండర్, డైరీని శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ కట్టా యల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి పుప్పాల వీరన్న, మండల అధ్యక్ష ,కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్‌రావు, కోడిపాక మల్లికార్జున్, జిల్లా కౌన్సిలర్ తూము శ్రీనివాస్, శిగ వీరస్వామి గౌడ్, మైల చంద్రయ్య, కోణకంచి శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, కంచుకోట శ్రీనివాస్, ఎన్.చంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్దన్‌రెడ్డిలు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముస్కు వెంకట్‌రెడ్డి, పుప్పాల వీరన్న, భిక్షం, అంజయ్య, శంకర్, దేవానంద్, మల్లిక, కృష్ణవేణి, రామకిషన్, రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

చివ్వెంల(సూర్యాపేట) : ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని ఎంపీపీ కల్పగిరి యశోధ అన్నారు. శనివారం ఎమ్మార్సీ కార్యాలయంలో హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కట్టా యల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాల్ మహ్మద్, హెచ్ఎంలు మిర్యాల అమృతారెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, యాదగిరి. వెంకటేశ్వర్లు, చిన్న వెంకన్న, శ్రీనివాస్‌రావు, విష్ణుకుమార్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం సందర్శన



ఆత్మకూర్(ఎస్) మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జిల్లా డిప్యూటీ సీఈఓ విజయ లక్ష్మీ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆమె పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల వివరాలు, నిధులు, ఖర్చు వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కసగాని లక్ష్మీ, ఎంపీడీఓ తోట రమేష్, దప్పు మల్లయ్య తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

చివ్వెంల(సూర్యాపేట) : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ కల్పగిరి యశోధ అన్నారు. గుంజలూరులో సూర్యాపేట స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. శనివారం 100 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ చంద్రావతి, అధ్యక్షురాలు ఎం.పద్మావతి, డీసీఎస్ ఇరిగి కోటేశ్వరి, కన్నంత రెడ్డి వనజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అభినందనీయం



మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీపీ

ఆత్మకూర్(ఎస్): గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అభినందనీయమని ఎంపీపీ కసగాని లక్ష్మీ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న 250 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఫౌండర్, చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, వైస్ ఎంపీపీ కంచర్ల వెంకటరెడ్డి, జోనల్ చైర్మన్ చంద్రావతి, పద్మావతి, అనురాధ, వనజ, కవిత, ఎంపీటీసీ ఆరెంపుల దానియల్, సర్పంచ్‌లు పన్నాల సంజీవరెడ్డి, బెల్లంకొండ మంగమ్మ, ఫాతిమా, మోహినుద్దీన్‌పాషా, ఎంపీడీఓ తోట రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ అధికారులపై చర్య తీసుకోవాలని ఆందోళన

చివ్వెంల(సూర్యాపేట) : దళిత వాడల్లో విద్యుత్ కట్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలోని ఎస్సీకాలనీ వాసులు ధర్నా చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దళితులకు ఒక బల్బు, ఒక ఫ్యాన్‌కు ఉచిత కరెంట్ అందిస్తున్నామని చెప్పిన ప్పటికీ ఇక్కడి అధికారులు బిల్లులు చెల్లించాలని ఒక్కొక్కరికి రూ.1500 బకాయిలు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు కూలీ పనులు చేసుకుని జీవనం చేసుకునే తాము ఎలా చెల్లించాలన్నారు. కాలనీలో 60 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, వీరిలో 30 మందిపై విజిలెన్స్ అధికారులు కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ఈవిషయమై ట్రాన్స్‌కో ఏఈ అనిల్ కుమార్‌ని వివరణ కోరగా బకాయిలు చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

ఖైదీలకు పుస్తకాల అందజేత

సూర్యాపేట : అక్షర ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో వై.శేఖర్‌రెడ్డి హాస్పిటల్ సహకారంతో జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌లో ఖైదీలకు శనివారం చదువు వెలుగు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రజాక్ మాట్లాడుతూ చదువు లేకపోవడం, క్షణికావేశంతో తప్పులు చేసి ఖైదీలుగా మారారని, చదువు నేర్పించడంతో వారి ప్రవర్తనలో మార్పు వస్తుందన్నారు. ఈ సందర్భంగా పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలు, చార్టులు, కథల పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, సబ్‌జైలు సూపరింటెండెంట్ నెహ్రూ, కాకి రాంరెడ్డి, బాలాజీ, శంకర్, పద్మావతి, భాషానాయక్ పాల్గొన్నారు.

రాజ్‌కమల్ బార్ సీజ్

సూర్యాపేట : జిల్లాకేంద్రంలోని పొట్టిశ్రీరాములు సెంటర్‌లోని రాజ్‌కమల్ రెస్టారెంట్ అండ్ బార్‌ను ఎక్సైజ్ అధికారులు శనివారం సీజ్ చేశారు. శుక్రవారం రాత్రి మద్యం నాణ్యతపై ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సేకరించిన చీప్ లిక్కర్ మద్యం శాంపిళ్లలో 16 శాతం అదనంగా నీటి ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై జిల్లా సూపరింటెండెంట్ ఉన్నతాధికారులకు నివేదించగా శనివారం రాత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బార్ అనుమతులను రద్దు చేయడంతో సీజ్ చేశారు.

సాక్షి
ఆదివారం | జనవరి | 7
Portal Updates:
www.sakshieducation.com
→ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests
→ Download GATE 2018 Exam Admit Card now
→ Current Affairs 2017 PDFs Available on e-store
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..v

‘భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..’



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్ఠా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వానమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. ధూర్జటి
   రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
   శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు ‘శ్రీకాళహస్తి మహాత్మ్యం’. రాయల ఆస్థానంలో ఉండి కూడా ‘రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం’ అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.
2. ఎలకూచి బాలసరస్వతి
   అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
   జీవిత కాలం: 17వ శతాబ్దం
   (**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
   ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన ‘రాఘవ యాదవ పాండవీయం’ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన ‘సుభాషిత త్రిశతి’ని తెలుగులోకి అనువదించారు.
3. కంచర్ల గోపన్న:
   రాసిన శతకం: దాశరథి శతకం
   జీవిత కాలం: 17వ శతాబ్దం
   కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన వారు. ఈయన ‘భక్త రామదాసు’గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.
4. కాకుత్థ్సం శేషప్ప కవి
   రాసిన శతకం: నరసింహ శతకం
   జీవితకాలం: 18వ శతాబ్దం
   కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. ‘ధర్మపురి రామాయణం’ అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.
5. గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ
   రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
   గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం’ అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. ‘అవధాని శశాంక, ఆశుకవితా కేసరి’ అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.
6. నంబి శ్రీధరరావు:
   రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
   నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం’ అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. ‘శతక మధురిమ’ పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1.

భండన	భీముఁడా	ర్తాజన	బాంధవుఁ
U I I	U I U	I I I	U I I
డుజ్వల	బాణతూ	ణకో	
U I I	U I U	I U	

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2.

ఊరూరం	జనులె	ల్ల భిక్ష	మిడరో
U U U	I I U	I U I	I I U
యుండంగ	హల్గల్గ	వో	
U U I	U U I	U	

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

Model Questions


1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above
13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy

BANK
POs, Clerks
Banking Special Awareness

Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971
19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF
25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above
26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above
31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	



నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనులలోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.



దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

వైభవంగా కోటి దీపోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్ర వారం రాత్రి కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రోచ్ఛరణాల మధ్య వందలాదిగా తరలివచ్చిన మహిళా భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గేయాల నడుమ జరిగిన కోటి దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రంగాచార్యులు, ఈఓ కొండారెడ్డి, ధర్మకర్తలు రామకృష్ణమా చార్య, జగన్నాధాచార్య, రామలక్ష్మణాచార్య, దామోదరాచార్య, నర్సింహాచార్య, ప్రసాదాచార్య, మోహనాచార్య, రవికుమా రాచార్య, అర్చకులు భాస్కరాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



'బతుకు'అడ్డా

ఉన్న ఊళ్లో ఉపాధి దొరకక పొట్ట చేతబట్టుకొని పనికోసం కూలీలు భువనగిరిలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలోని అడ్డాకి చేరుకుంటారు. కూలికి ఎవరు పిలుస్తారా అని ఎదురుచూ స్తారు. ప్రతిరోజూ ఈ అడ్డాకి 50 నుంచి 150 మంది వస్తుంటారు. వీరిలో కొందరికి కూలి దొరకడంతో సంతోషం వ్యక్తం చేయగా పని లభించని వారు విచారం తో వెనుదిరుగుతారు.

- సాక్షి, ఫొటోగ్రాఫర్, యాదాద్రిభువనగిరి

జైళ్లశాఖ ఉత్పత్తుల విక్రయకేంద్రం ప్రారంభం



వస్తువులను పరిశీలిస్తున్న డీఎస్పీ రమణారెడ్డి

మునగాల(కోదాడ): మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో శనివారం మైనేషన్ జైళ్లశాఖ వారి ఆధ్వర్యంలో తయారు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని కోదాడ డీఎస్పీ రమణారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా జైల్ సూప రింటెండెంట్ డి.శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని చంచల్‌గూడ, చర్లపల్లి, వరంగల్ జైళ్లతో పాటు ఏడు జిల్లా జైళ్లలో ఖైదీలు తయారు చేసిన 64రకాల వస్తువులను ఈ కేంద్రాల ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఖైదీల ఆధ్వర్యంలో తయారు చేసిన ఉత్పత్తులు నాణ్యత కల్గి ఉండడమే కాక మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే లభించను న్నట్లు తెలిపారు. ఖైదీలు తయారు చేసే వస్తువులలో సెంటెడ్ ఫినాయిల్, బెడ్‌షీట్స్, టవల్స్, సబ్బులు, ఎల్‌ఈడీ బల్బులు, నోటు పుస్తకాలు, చేతి రుమాళ్లు, ఫోర్ క్లీనర్స్, డోర్ మ్యాట్స్‌లాంటి వస్తువులున్నా యిన్నారు. జిల్లాలో ప్రప్రథమం గా మండల కేంద్రంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జైల్ సూపరింటెండెంట్ జె.నెహ్రూ, మున గాల సీఐ ఎస్.శివశంకర్‌గౌడ్, మునగాల, నడి గూడెం, మోతె పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐలు గడ్డం నగే ష్, వి.నారాయణరెడ్డి, శ్రీకాంత్, సిటిజన్ ఫోరం జిల్లా కన్వీనర్ శశికాంత్, మండల శాఖ కన్వీనర్ రంగా, సభ్యులు, పాల్గొన్నారు.

పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



రికార్డులు పరిశీలిస్తున్న విజయలక్ష్మి

మోతె(కోదాడ): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవ గాహన కల్పించాలని నల్లగొండ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ విజయ లక్ష్మి అన్నారు. శనివారం ఆమె ఎంపీడీఓ కార్యాలయాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు ప్రభు త్వం అందించే పథకాలు నేరుగా అందేలా చూడాలన్నారు. 2015–2016, 2016–2017 ఆర్థిక సంవత్సరాల్లో మంజూరైన పలు పథకాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీపీ గుగు లోతు ఝాన్సీ, ఎంపీడీఓ వెంకటాచారి ఉన్నారు.

మూసీ సమాచారం


పూర్తిస్థాయి నీటి మట్టం:645 అడుగులు	
ప్రస్తుత నీటిమట్టం:641.31 అడుగులు	
ఇన్‌ఫ్లో: నిల్	
ఔట్‌ఫ్లో: నిల్	
కుడి ప్రధాన కాల్వకు: 310 క్యూసెక్‌లు	
ఎడమ ప్రధాన కాల్వకు:330 క్యూసెక్‌లు	
పట్టణ ప్రజల తాగునీటి కోసం:10క్యూసెక్‌లు	

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:538.00అడుగులు
ఇన్‌ఫ్లో	:1,980క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:18,710క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,191క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,304క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:నిల్‌క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,032క్యూసెక్కులు
జలవిద్యుత్	:నిల్‌క్యూసెక్కులు
డైవర్షన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:121క్యూసెక్కులు

ప్రతిరోజూ గ్రీన్ డేగా పాటించాలి

మునగాల(కోదాడ): రానున్నది వేస వికాలం కావడంతో హరితహారంలో ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కను ప్రతిరోజూ గ్రీన్‌డేగా భావించిన నీరుపోసి కాపాడాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పూర్ణశశికాంత్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస ం అనే అంశంపై నిర్వహించిన శిక్షణ లో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఓరుగంటి రవి, ఉపాధ్యాయులు ఫాతిమా బేగం, వీరబాబు పాల్గొన్నారు.



సాక్షి 8 ఆదివారం | జనవరి | 7 | 2018 9
Weekend NRI



శ్రీమంతులు

- పుట్టి పెరిగిన ఊరి రుణం తీర్చుకుంటున్న ఎన్‌ఆర్‌ఐలు
- గ్రామాలను దత్తత తీసుకుని మౌలిక వసతుల కల్పన
- స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి అనాథలు, పేదలకు సాయం
- ఆదర్శంగా నిలుస్తోన్న ఉమ్మడి జిల్లాలోని ప్రవాస భారతీయులు

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ' అనే మాటను స్ఫూర్తిగా తీసుకున్నారు.. ఉమ్మడి జిల్లాలోని ప్రవాస భారతీయులు. విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన ఊరు, చదువుకున్న బడిని మరిచిపోకుండా గ్రామాల అభివృద్ధిలో తమ వంతు పాలు పంచుకుంటున్నారు. అభివృద్ధిలో వెనకబడిన గ్రామాలు, తండాలు, పాఠశాలలను దత్తత తీసుకుని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈనెల 9న ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎన్‌ఆర్‌ఐలపై ఈ వారం వీకెండ్ స్పెషల్.

సేవా కార్యక్రమాల్లో పాస్



పెంచికల్‌దిన్నెలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

నేరేడుచర్ల(హుజూర్‌నగర్): నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు అరిబండి శ్యాంప్రసాద్ (అమెరికా), పారుపల్లి జ్యోతి (అమెరికా), నరజాల రవికుమార్ (సింగపూర్), సాయి(అమెరికా)లు తమ సొంతూరికి సేవ చేయాలనే తపనతో 'పాస్' స్వచ్ఛంద సంస్థను (పెంచికల్‌దిన్నె అసోసియేషన్ ఫర్ సోషల్ సర్వీస్) 2016లో ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్, కంప్యూటర్ పాఠాలు బోధించే టీచర్, స్కూల్ వాచ్‌మన్‌ను ఏర్పాటు చేశారు. అలాగే ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సోలార్ ప్లాంట్, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారానికి లక్ష రూపాయలు కేటాయించారు. అవేకాకుండా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్‌కు అవసరమయ్యే పరికరాలను విరాళంగా ఇచ్చారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాల వేదికకు 10 కుంటల స్థలాన్ని కొనుగోలు చేయడమే కాకుండా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షల రూపాయలు అందజేశారు. ఇవే కాకుండా గ్రామంలో చాలా సేవా కార్యక్రమాలు చేపట్టారు.

స్ఫూర్తిదాయకంగా నిలిచారు



సొంత గ్రామ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు అందిస్తున్న చేయూత స్ఫూర్తిదాయకం. వారి సేవలు మరువలేనివి. సొంత ఊరిపై మమకారంతో పాఠశాల, హాస్పిటల్, దేవాలయం, గ్రంథాలయం, శ్మశాన వాటికలకు విరాళాలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మున్ముందు ఎన్‌ఆర్‌ఐల సహకారంతో గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం.

– సుంకరి క్రాంతికుమార్, సర్పంచ్, పెంచికల్‌దిన్నె

ఎల్లప్పుడు సహకరిస్తాం



గ్రామాభివృద్ధికి పాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్లప్పుడు సహకారం అందిస్తాం. గ్రామంలో పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు తమ సంస్థ ద్వారా అనేక నిధులు వెచ్చించాం. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకారాన్ని అందించాం. గ్రామంలోని పేదల అభ్యున్నతికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం.

– పారుపల్లి జ్యోతి, ఎన్‌ఆర్‌ఐ, అమెరికా

జన్మభూమి సేవలో..

- పేదవిద్యార్థులకు అండగా నిలుస్తోన్న శ్రీనాథ్‌రెడ్డి

గుర్రంపోడు(నాగార్జునసాగర్) : నార్త్ కెరోలియన్‌లో నివసిస్తున్న గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు గట్టుపల్లి శ్రీనాథ్‌రెడ్డి జన్మభూమిపై మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. చదువు ప్రాముఖ్యాన్ని ప్రతి విద్యార్థి పాఠశాల దశలోనే గుర్తించి కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందని, అలాంటి చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదని పేదవిద్యార్థులకు అండగా నిలుస్తున్నాడు.. శ్రీనాథ్‌రెడ్డి. తేనెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతుల్లో ఆల్‌రౌండ్ ప్రతిభ చూపిన ముగ్గురి విద్యార్థులను ఎంపిక చేసి ఏటా రూ.20 వేలు నగదు బహుమతులు అందజేస్తున్నాడు. పేద విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడే వారికి కూడా తన శక్తి మేరకు సాయం అందిస్తున్నాడు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తూ యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాడు. గ్రామ పాఠశాలతోపాటు, గుర్రంపోడు మోడల్ స్కూల్‌లో ఉచితంగా యోగా తరగతులు, కరాటే తరగతులు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నుంచి పుట్టిన ప్రతి ఆడపిల్ల గుర్తుగా రెండు ఎర్రచందనం మొక్కలను వారి తల్లిదండ్రులకు అందించి చెట్టు పెరిగే 20 ఏళ్ల నాటికి ఆ డబ్బు పెళ్లి అవసరాలకు ఉపయోగపడేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని శ్రీనాథ్ తెలిపారు.

ఎన్‌ఆర్‌ఐ సాయం అభినందనీయం



ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐ శ్రీనాథ్‌రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయం. పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచిన ఎన్‌ఆర్‌ఐ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు. భవిష్యత్‌లో ఎలాంటి అవసరమొచ్చినా సహాయ పడతామనే భరోసా కల్పించారు. చదువులో పేద విద్యార్థులను ప్రోత్సహించడం ప్రశంసనీయం.

– బద్రీనారాయణ, హెచ్‌ఎం, తేనెపల్లి ఉన్నత పాఠశాల



తేనెపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు



గట్టుపల్లి శ్రీనాథ్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ

15 ఏళ్లుగా స్ప్రెడ్ సేవలు

స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న పటేల్ శ్రీధర్‌రెడ్డి

సూర్యాపేటరూరల్: సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పటేల్ శ్రీధర్‌రెడ్డి 2003లో స్ప్రెడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులు నిర్మించడం, బెంచీలను ఉచితంగా అందజేశారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మహిళలకు కుట్టుశిక్షణ ఇప్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు.

చేపట్టిన సేవా కార్యక్రమాలు..


- సూర్యాపేట నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటి వరకు సుమారు 100కు పైగా అదనపు తరగతి గదుల నిర్మాణం.
- సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి ఆర్థికసాయం.
- బాలెంల ఉన్నత పాఠశాలలో ఆట స్థలానికి రెండెకరాల స్థలం విరాళం. అదేవిధంగా గ్రామంలోని రెండు పాఠశాలలకు 25 కంప్యూటర్లు, కంప్యూటర్ విద్య బోధించుటకు ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించాడు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యావలంటర్లను నియమించారు.
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బాలెంల పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు మూడు ప్రొజెక్టర్లు, మూడు ల్యాప్‌టాప్‌లు, మూడు స్పీకర్లు అందజేశారు.
- విద్యార్థినులకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించేందుకు 10 కుట్టుమిషన్లు ఏర్పాటు చేసి కుట్టుశిక్షణ ఇప్పిస్తున్నారు.
- అనాథ పిల్లలకు బాలెంల గ్రామంలో స్ప్రెడ్ హాస్టల్ ఏర్పాటు చేశారు.
- గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు.
- అదేవిధంగా మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టుశిక్షణ కేంద్రాల ఏర్పాటు, శిక్షణతో పాటు మరికొన్ని సామాజిక సేవా కార్యక్రమాలు సంస్థ ద్వారా చేపడుతున్నారు.



బాలెంల ఉన్నత పాఠశాలలో టైలరింగ్ నేర్చుకుంటున్న బాలికలు

కంప్యూటర్ విద్య నేర్చుకుంటున్న విద్యార్థులు

ఇంజనీరింగ్ పూర్తి చేశా..



పటేల్ శ్రీధర్‌రెడ్డి నెలకొల్పిన స్ప్రెడ్ సంస్థ ద్వారా సాయం పొంది నేను ఇంజనీరింగ్ పూర్తి చేశాను. ఎందరో నాలాంటి పేద పిల్లలకు ఉచిత వసతితో కూడిన విద్యను అందిస్తూ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్నాడు. ఆయన సేవలు మరువలేనివి.

– ఆవుల ప్రసాద్, బాలెంల

'కార్పొరేట్'కు దీటుగా విద్య



బాలెంల పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా. విద్యారంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే స్ప్రెడ్ ఇండియా సంస్థను 2003లో ఏర్పాటు చేశాం. 75 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విధంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. అభివృద్ధి చెందిన దేశాల్లో 75 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలకే వెళ్తారు. పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవిధంగా చట్టం తేవాలి.

– పటేల్ శ్రీధర్‌రెడ్డి, స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్

సమాజ సేవ.. ఆయన తోవ



ఆలేరు ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న దొంతిరి శ్రీధర్‌రెడ్డి

ఆలేరు: ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన దొంతిరి శ్రీధర్‌రెడ్డి గతంలో అమెరికాలో ఉద్యోగం చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. జన్మభూమిని మరచిపోకుండా పుట్టిన ఊరికి ఏదైనా చేయాలనే తపనతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. తాను సంపాదించిన దానిలో కొంతమేర పలు సామాజిక సేవ కార్యక్రమాలకు ఉపయోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. 2006లో డీఎస్‌ఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. 2014లో ఆలేరుకు చెందిన లక్ష్మణ్ అనే యువకుడు రైలు ప్రమాదంలో చేతివేళ్లను కోల్పోయాడు. దీంతో జీవనాధారం కరువైంది. విషయం తెలుసుకున్న శ్రీధర్‌రెడ్డి అతనికి ఉపాధి కల్పించేందుకు రూ.లక్షతో ఆటో కొనుగోలు చేసి యువకుడికి అందజేశాడు.

ఎన్నో సేవా కార్యక్రమాలు

- 2008లో ఆలేరు నియోజకవర్గంలో సుమారు లక్ష మొక్కలను రోడ్లకు ఇరువైపులా, పాఠశాలల్లో నాటారు.
- ప్రతియేటా 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తున్నారు.
- అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించేదుకు ఉపకార వేతనాలు అందిస్తున్నారు.
- జిల్లావ్యాప్తంగా ఫ్లోరోసిస్‌పై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు.
- జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఎంతో సంతృప్తిగా ఉంది..



స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తున్నా. సమాజం మనకు ఏమీ ఇచ్చింది అని కాకుండా, మనం ఏమీ ఇచ్చాం అన్నదే కావాలి. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మనిషి పురోభివృద్ధి సాధిస్తారనే నమ్మకం ఉంది. సేవలను అందించడం ద్వారా ఎంతో సంతృప్తి కలుగుతుంది. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటూ అన్ని గ్రామాలు ప్రగతి పథంలో ఉంటాయి.

- దొంతిరి శ్రీధర్‌రెడ్డి, డీఎస్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

రూ.10 లక్షలు వెచ్చించి..

సొంతూరు ఆరెగూడెంలో సుమారు రూ.15ఏళ్ల క్రితం పది లక్షలు వెచ్చించి రామాలయం నిర్మించాడు. దేవాలయం నిర్మించాలన్న తన కోరిక నిమిత్తం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని నిర్మించాడు. ఇందుకు సంబంధించి స్థలం సైతం తానే కొనుగోలు చేశాడు. ఈయన నిర్మాణం చేయించిన ఆలయం ప్రస్తుతం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ అభివృద్ధికి విరాళం కూడా అందజేస్తాడు.

రెండు గ్రామాల దత్తత


- విస్తృత సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జైపాల్‌రెడ్డి



జైపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న గిరిజనులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు సాముల జైపాల్‌రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడి పోయాడు. మొదటగా ఉత్తర అమెరికా తెలుగు సమితిలో కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఉమ్మడి రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాడు. అందులో భాగంగా 2015 డిసెంబర్ 25న తన స్వగ్రామమైన వేపలసింగారంలో 25 మంది ప్రత్యేక వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వేలాది మందికి వైద్యం చేయించాడు. స్థానిక యువతను విద్య, ఉపాధి రంగాల్లో కూడా ప్రోత్సహించడం, నిరుపేదలకు సాయమందించడానికి తరచు గ్రామానికి వస్తుంటాడు. అందులో భాగంగా తన స్వగ్రామమైన వేపలసింగారం, కోదాడ మండలం బీక్యాతండా, మఠంపల్లి మండలం అవిరేణికుంట తండాలను దత్తత తీసుకుంటున్నట్లు గతేడాది డిసెంబర్ 24న ప్రకటించాడు. ఈ ఏడాది మే నుంచి అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.

సొంతూరికి సేవ చేయాలని..



ఆరెగూడెంలో జనార్దన్‌రెడ్డి నిర్మించిన రామాలయం



చౌటుప్పల్(మునుగోడు) : చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన మునగాల జనార్దన్‌రెడ్డి దశాబ్దాల క్రితమే అమెరికాకు వెళ్లాడు. అక్కడే ప్రముఖ వైద్యుడిగా స్థిరపడ్డాడు. అక్కడే ఉద్యోగ విరమణ పొందాడు. ఆయన ముగ్గురు కుమార్తెలు అక్కడే స్థిరపడ్డారు. ఈయన మాత్రం సమయం చిక్కినప్పుడల్లా రెండు మూడేళ్లకోసారి సొంతూరికి వచ్చి సేవా కార్యక్రమాలు చేపడుతుంటాడు. ఒక్కోసారి తన భార్య కస్తూరిని సైతం తీసుకొస్తాడు. శ్రీరామనవమి వేడుకల సమయంలో ఇక్కడకు చేరుకుంటారు. ఉత్సవాల నిర్వహణకు తనవంతు సాయం అందిస్తుంటాడు. అమెరికాలో ఉన్నా తరచుగా ఇక్కడివారి యోగక్షేమాలు తెలుసుకుంటారు. ఏది ఏమైనా అమెరికాలో ఉండి సొంత ఊరికి సేవ చేయడం అభినందనీయమని పలువురు కీర్తిస్తున్నారు.

ఎస్‌ఎంబీ ట్రస్ట్ ద్వారా..

పెద్దఅడిశర్లపల్లి(దేవరకొండ): పీఏపల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రాములు, సుశీల దంపతులు 45ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. సెయింట్ లూయిస్ సిటీలో బీజేసీ హాస్పిటల్‌లో సేవలందిస్తున్నారు. ఈ దంపతులు తన తల్లిదండ్రులు సముద్రాల మల్లయ్య, బంగారమ్మ పేరు మీద ఎస్‌ఎంబీటీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి తన స్వగ్రామానికి చేయుతనందిస్తున్నారు. గ్రామంలో శ్రీ కోదండరామాలయ దేవస్థానం నిర్మాణానికి రూ. 2.5లక్షల విరాళం, ఆలయ పూజారికి నెలకు రూ.8వేల వేతనం, ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, గుడిపల్లి ఎక్స్ రోడ్డు వద్ద తల్లిదండ్రుల పేరు మీద మరో ప్రయాణికుల ప్రాంగణం, జెడ్పీహెచ్‌ఎస్‌లో మొక్కలకు 200 ట్రీ గార్డ్స్, విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ అందించారు. అంతేకాకుండా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేల నగదు పురస్కారం అందించేందుకు ముందుకొచ్చారు.



గుడిపల్లిలో తాము నిర్మించిన కోదండరామాలయంలో సముద్రాల రాములు, సుశీల



ఒక్క బోరు.. వంద బిందెలు

- సాధుతండాలో దాహం కేకలు
- వేసవికి ముందే నీటి ఎద్దడి
- వ్యవసాయ బావుల వద్దకు గిరిజనులు
- పట్టించుకోని అధికారులు

వేసవికి ముందే నీటిఎద్దడి గ్రామాలను పీడిస్తోంది. వర్షాకాలం ముగిసి రెండు నెలలు ముగి యక ముందే ప్రజలు బిందెడు నీటి కోసం బండె డు కష్టాలు పడాల్సి వస్తోంది. సాధుతండాలోని బోర్లన్నీ వట్టిపోవడంతో వ్యవసాయ బావులే దిక్కయ్యాయి. అది కూడా ఒక్కటే ఉండడంతో ఒక్కబోరు.. వంద బిందెలు చందంగా మారింది.



మేళ్లచెరువు :

మండలంలోని హేమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సాధుతండాలో తాగు నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తండాలో 500 మంది జనాభాకుపైగా ఉన్నారు. వారికోసం 4 బోరు బావులు, 4 చేతి పంపులు ఉన్నా.. ఒక్కదానిలో కూడా నీళ్లు లేవు. మండలంలో ఈ యేడు సరైన వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దీంతో గ్రామాల్లోని బోర్లు, బావులు ఎండిపోయి గ్రామాల్లో తాగు నీటి సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది.

వ్యవసాయ బావులే దిక్కు..

గ్రామంలోని బోర్లన్నీ వట్టిపోవడంతో తండావాసులు వ్యవసాయ బావుల వద్ద నీటికోసం పరుగులు తీస్తున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల అవి కూడా పూర్తి స్థాయిలో నీళ్లు పోయడం లేదు. దీంతో బిందెడు నీళ్లకోసం పనులన్నీ మానుకొని రాత్రి, పగలు బోర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

నీటి యుద్ధాలు.. కేసులు

తాగునీటి కోసం మహిళలు శిగపాట్లు పడుతున్నారు. వ్యవసాయ పనుల సీజన్ కావడంతో త్వరగా వెళ్లలన్నా ఆతృతతో వ్యవసాయబావుల వద్ద ముష్టి యుద్ధాలు నిత్యకృత్యం అయ్యాయి. ఇటీవల జరిగిన నీటి పంచా యితీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడం ఆందోళన కలిగి స్తోంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ట్యాంకర్ల ద్వారనైనా తాగునీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

తాగునీటి సమస్యను తీర్చాలి



మా తండాలో గడిచిన వేసవి నుంచి ఇప్పటి వరకు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. బిందెడు నీటి కోసం కిలోమీటర్‌కు పైగా వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది. ఇప్పుడే ఇలాగుంటే రాబోయే వేసవిని తలచుకుంటే భయమేస్తుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి తాగునీటి కష్టాలను తీర్చాలి.

-లావూరి సుజాత, సాధుతండా

సమస్యను పరిష్కరిస్తాం..

సాధుతండాలోని తాగునీటి సమస్య దృషికి వచ్చింది. గ్రామంలో బోర్లు అడుగంటడంతో సమస్య జఠిలం అయింది. గతంలో తండా సమీపంలోని వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని నీటి సమస్య తీర్చాం. ప్రస్తుతం కూడా వ్యవసాయ బోర్ల.. లేదా ట్యాంకర్ల ద్వారానైనా నీటి సమస్యను పరిష్కరిస్తాం.

-వెంకన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ



హుజూర్‌నగర్ : పట్టణంలోని లింగగిరి రోడ్డు నుంచి ఈద్గాకు వెళ్లే ప్రధాన వీధిలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కొన్ని నెలలుగా ఎవరు పట్టించుకోవడం లేదు.

ఫొటో పంపినవారు : బి.భార్గవ్, హుజూర్‌నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

న్యూస్ బాక్స్

అవకతవకలపై విచారణ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

హుజూర్‌నగర్ : ప్రభుత్వం అందజేస్తున్న కళాకారుల పింఛన్ల మంజూరులో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించాలని జానపద కళాకారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. అనాదిగా కళారంగాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న అనేక మంది కళాకారులకు నేటి వరకు పింఛన్లు అందడం లేదన్నారు.సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం, నాగిరెడ్డి, రామన్న, రమేష్, సైదులు, ఎం.పిచ్చయ్య, వెంకటి, భవాని, రవి, ప్రసాద్, గురుబ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లింపునకు సహకరించాలి

హుజూర్‌నగర్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల చెల్లింపునకు యజమానులు సహకరించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శనివారం మండలంలోని బూరుగడ్డలో ఇంటి పన్నుల స్పెషల్ డ్రైవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ విజయశ్రీ, కార్యదర్శులు విజయలక్ష్మి, శ్రీవిద్య, గిరిజాకుమారి, ఉపేందర్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : సీఎం కేసీఆర్ దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. శంభిరెడ్డి కోరారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోనందున ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్చక ఉద్యోగులు ఆందోళన పిలుపునిస్తూ ఖమ్మంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, గోవిందరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రోషపతి

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న స్కీం వర్కర్ల వ్యతిరేక చర్యలను నిరసిస్తూ ఈనెల 17న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గ్రేస్‌మణి, ఆర్. మంగమ్మ, ఎన్.వెంకటరావమ్మ, కోటేశ్వరి, కళావతి, తిరుపతమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ బిల్లు పెట్టాలి



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చింతిర్యాల బాల చంద్రుడు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా వర్గీకరణకు ఉద్యమిస్తున్న మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, నాయకులు చింతిర్యాల నాగయ్య, కస్తాల ముత్తయ్య, వెంకటేశ్వర్లు, చెడపంగు వినోద్, నందిగామ ముక్కంటి, మందా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావణ్‌కుమార్, దేవభిక్షం,వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సైదులు, పోసు, రవి, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



మేళ్లచెరువు : వెల్లటూరు పునరావాస కేంద్రం వద్ద కోదాడ -మేళ్లచెరువు మెయిన్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. పునరావాస కేంద్రం నుంచి రోడ్డు ఎక్కే సమయంలో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు.

-కె.నర్సింహరావు, వెల్లటూరు


ఉపాధిహామీ బిల్లులు చెల్లించాలి



మేళ్లచెరువు : ఉపాధిహామీ పనుల్లో భాగంగా గత ఏప్రిల్,మే నెలల్లో చేసిన పనులకు నేటి వరకు కూలీ బిల్లులు రాలేదు. ఉపాధి హామీ సిబ్బందిని అడిగితే నిధులు రాలేదని చెబు తున్నారు. వెంటనే బిల్లులను చెల్లించి కూలీలను ఆదుకోవాలి.

-పేరబోయిన దుర్గ, రాఘవపురం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12

మన హుజూర్‌నగర్
సాక్షి సూర్యాపేట
ఆదివారం । జనవరి । 7 । 2018

వెండితెర



శ్రీనివాస : ఎంసీఏ ..
మిడిల్ క్లాస్ అబ్బాయి
సెల్: 08683-241083
సాయిబాబా : ఒక్క క్షణం..
సెల్: 9848698465

ప్రోత్సాహంతోనే ఎదుగుదల

మఠంపల్లి : సమాజంలో ఏపని చేపట్టినా ప్రోత్సాహంతోనే ఎదుగుదల ఉంటుందని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని చౌటపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోనే మొదటిసారిగా చేపట్టిన స్పెల్ బీ టాలెంట్ టెస్ట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. బాలబాలికలకు విద్యాబుద్ధులతోనే అభివృద్ధికి పునాది పడుతుందన్నారు. దానిలో భాగంగా చౌటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థానిక సర్పంచ్ నలబోలు భవానివెంకటరెడ్డి ప్రోత్సాహంతో ఏకంగా 200 మంది ఇంగ్లిష్ మీడియం విద్యార్థులతో జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టిని ఆకర్షించిందన్నారు. యోజకవర్గ వ్యాప్తంగా 30 ఇంగ్లిష్ మీడియం పాఠశాలలకు చెందిన 98 మంది బాల బాలికలు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని హుజూర్‌నగర్‌కు చెందిన కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ విద్యార్థిని బాణోతు కుముద రూ.5 వేల నగదు, ద్వితీయ బహుమతిని ఆలాప్ స్కూల్‌కు చెందిన ఎన్.సృజన కీర్తి రూ.3 వేలు, కాకతీయ స్కూల్‌కు చెందిన కె.స్వర్ణ మాలిక రూ.2 వేల బహుమతిని గెలుచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు నలబోలు వెంకటరెడ్డి, హెచ్‌ఎం కె.పద్మ, రవీందర్, మోడె లింగయ్యయాదవ్, మేరిగ నర్సయ్య, వెంకటేశ్వర్లు, సుమలత, సుజాత, విజయలక్ష్మి తదితరులున్నారు.



టాలెంట్ టెస్ట్ పరిశీలిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడి మృతి



మామిడి సైదయ్య

గరిడేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు, శతాధిక వృద్ధుడు మామిడి సైదయ్య (105) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని పాత అప్పన్న పేటకు చెందిన మామిడి ముత్తయ్య చిన్నప్పటి నుంచే సీపీఎంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. ఆంధ్రమహిళ సభల నాటి నుంచి రాజకీయాల్లో పాల్గొంటూ తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకైనపాత్ర పోషించాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పారేపల్లి శేఖర్‌రావు, షేక్ యాకుబ్, జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, పోటు గోపాలరావులు సంతాపం వ్యక్తం చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చింతలపాలెం : పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొండపాడు శివారు బుగ్గమాదారం వద్ద పేకాడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట చేసి వారి వద్ద నుంచి రూ.1180 నగదు, ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

దొంగిలించిన సొత్తు రికవరీ

మేళ్లచెరువు : మండల కేంద్రానికి చెందిన నానిబాల భవాని భర్త వెంకటేశ్వర్లు ఇంటిలో గత సంవత్సరం డిసెంబరు 4వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీలో మూడు తులాల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ పోయినట్లు బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దొంగిలించన సెల్‌ఫోన్ ఆధారంగా విచారణ చేసిన పోలీసులు హుజూర్‌నగర్ మండలం వేపలసింగారానికి చెందిన నందిగామ వంశీని అదుపులోకి తీసుకున్నారు. అతడు దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో ఆభరణాలు రికవరీ చేసినట్లు ఎస్‌ఐ.సత్యనారాయణ తెలిపారు. కేసు ఛేధించిన వారిలో పోలీస్ సిబ్బంది కృష్ణమూర్తి, లింగయ్య, హుస్సేన్ తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి





అంజలీ స్కూల్‌లో మాట్లాడుతున్న ఎంఈఓ వెంకన్న నాయక్, స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నేరేడుచర్ల : విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలని మండల విద్యాధికారి ఎల్.వెంకన్న నాయక్ కోరారు. శనివారం ఆయన నేరేడుచర్లలోని అంజలీ ఇంగ్లిషు మీడియంలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చునన్నారు. అనంతరం స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.సైదిరెడ్డి, డైరెక్టర్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు ఎంవైఎన్‌చారి, నవీన్, ఉపేందర్, సీత రాములు, రవీందర్‌రెడ్డి, మన్సూర్, జనార్దన్, శ్రీనివాస్‌రెడ్డి, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలపై మంత్రికి వినతి



చింతలపాలెం : పెండింగ్‌లో ఉన్న పులిచింతల ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తమ్మారం ఎంపీటీసీ సభ్యుడు లకావత్ రామారావు మంత్రి జగదీశ్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పులిచింతలలో 13 గ్రామాలు ముంపునకు గురైనట్లు తెలిపారు. ఒకే ప్రాజెక్ట్ కింద రెండు జిల్లాలో గ్రామాలు మునిగి పోతే గుంటూరు జిల్లా వారికి ఒక రకమైన ప్యాకేజీలు, పాత నల్లగొండ జిల్లా వాసులకు మరో రకమైన నష్టపరిహారం ప్యాకేజీ చెల్లించారని వివరించారు. ఈవిషయంపై మంత్రి చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

విద్యార్థులకు అల్పాహారం



మాట్లాడుతున్న ఎంఈఓ ఎల్.వెంకన్న నాయక్

గరిడేపల్లి : కల్మల్‌చెర్వు జెడ్పీహెచ్‌ఎస్ 10వ తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎల్. వెంకన్న నాయక్ శనివారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాత బొల్లగాని సైదులు గౌడ్ సహకారంతో విద్యార్థులకు ఆల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.గురునాథం, ఎస్. కృష్ణ, జి.పద్మజ, సీహెచ్ విజయకుమారి, అనంతు సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని టీ మాస్ జిల్లా నాయకుడు పులిచింతల వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కాలనీలో టీ మాస్ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలనీలో అంతర్గత సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టలేదని వాపోయారు. 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్న కాలనీ అభివృద్ధికి నగరపంచాయతీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణకార్యదర్శి నాగారపు పాండు, టీ మాస్ నాయకులు పులిచింతల వెంకట్‌రెడ్డి, ములకలపల్లి సీతయ్య, పల్లె వెంకటరెడ్డి, శీతల రోషపతి, మరియన్న, వెంకటనారాయణ, ఆదెమ్మ, శ్రీను, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

8న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



ఆహ్వానపత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీలో ఈ నెల 8 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విఘ్నేశ్వర కాలనీ యూత్ సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐలు రంజిత్‌రెడ్డి, దూత వెంకటేశ్వర్లు, రాణిలకు ఆహ్వాన పత్రాలు అందజేసి విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించు కొని నిర్వహిస్తున్న ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.12,116, ద్వితీయ బహుమతి రూ.10,116, తృతీయ రూ.7,116, చతుర్థ రూ. 4,116 అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 7095081481, 9948991726 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల నాగేశ్వరరావు, యూత్ సభ్యులు గోపిరాజ్, పల్లె క్రాంతి, దుర్గాప్రసాద్, రమేష్, అశోక్ పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడిగా శంకర్‌రావు



నేరేడుచర్ల : నేరేడుచర్ల పశువైద్యసహాయ సంచాలకుడిగా మేకల శంకర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. శంకర్‌రావు ఇప్పటి వరకు గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వులో పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి పొంది బదలీపై ఇక్కడకు వచ్చారు.

- **పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలివ్వాలి**

మఠంపల్లి : మండలంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులైన, అర్హులైన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల ఐఎన్‌టీయూసీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుంటక కరుణాకర్‌రెడ్డి, పులయ్య, శేఖర్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహారావు, శాంతి, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

- **ఉద్యోగావకాశాలు కల్పించాలి**

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు నూతనంగా ప్రకటించిన 12 శాతం రిజర్వేషన్‌ను అమలు పరిచిన తర్వాతనే నూతన ఉద్యోగాలు ప్రకటించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగునాయక్ కోరారు. శనివారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రవీందర్ నాయక్, పెదబాబు, కోటేష్, సైదా, రాజేష్, శంకర్‌పాల్గొన్నారు.

- **గ్రామాభివృద్ధికి కృషి చేయాలి**

నేరేడుచర్ల : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బొత్తలపాలెం సర్పంచ్ పొలకట్ల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీవోటీలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అందె చిన్నమల్లయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**

నేరేడుచర్ల : పాలకీడు మండల కేంద్రంలో శనివారం పద్మశాలీ సంఘ క్యాలెండర్‌ను ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ముషం నర్సింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పండరి, సర్పంచ్ గుర్రం ధనమూర్తి, ఆ సంఘ మండల అధ్యక్షుడు దేవులపల్లి సైదులు, వెంకటేశ్వర్లు, గుర్రం సైదులు, రవి, నర్సయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.





కోదాడ పట్టణంలోని 1వ వార్డులో గేట్‌వాల్వ్ లీకేజీతో మంచినీరు ఇలా రోడ్డుమీద పారుతుంది. తరువాత మురుగు నీరు మంచినీటి పైపుల్లోకి వెళ్తుంది. సిబ్బంది స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలి.

ఫొటో పంపినవారు: కొల్లు వెంకటేశ్వరరావు, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

ఆలయాలకు ఆదరణ కరువు.!

- పురాతన దేవాలయాలను పట్టించుకోని ప్రభుత్వాలు
- ఆనవాళ్లు కోల్పోతున్న చారిత్రక కట్టడాలు
- మరమ్మతులు చేయాలంటున్న పలు గ్రామాల ప్రజలు



దేవాలయం ముందు చెక్కిన రాతి బొమ్మ



సిరికొండలో మూసిఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం

మోతె: దూపదీప నైవేధ్యాలకు నోచుకోని దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తానంటున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. మండల పరిధిలోని సిరికొండ, రావిపహాడ్, అప్పన్నగూడెంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న పురాతన దేవాలయలో నిత్య పూజలు నోచుకోక దేవాలయాలు మరుగున పడుతున్నాయి. సిరికొండ గ్రామంలో 12వ శతాబ్దం నాటి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో కళతప్పి మూతపడింది. రామప్ప దేవాలయాన్ని పోలిన నాటి శిల్పకళా సంపదకు నిలయం ఈ దేవాలయం. ఈ దేవాలయం నాటి రాజులు తమ చరిత్రకు గుర్తుగా నిర్మించుకొన్నారు. దేవాలయంలో చెక్కిన రాతి విగ్రహాలు చల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఆలయంలో పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తుంది. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పవిత్రతను కొల్పోయే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు భావించి దేవాలయంలోకి వెళ్లకుండా దేవాలయ ముఖ ద్వారానికి తాళాలు వేశారు. పెద్ద బండరాళ్లతో నిర్మించిన స్తంభాలపై చెక్కిన బొమ్మలు చూపరులను ఆకట్టుకుంటాయి. దేవాలయం చుట్టూ ప్రహరీ పెద్ద బండరాళ్లతో ఏర్పాటు చేయడం, దేవాలయం అంతఃభాగంలో నలుదిక్కులా పెద్ద సొరంగ మార్గం ఉంది. నాటి శిల్పకళాకారుల నైపుణ్యతకు ప్రతీక.

కళతప్పుతున్న చారిత్రక ఆలయాలు..

సూర్యాపేట జిల్లాలో పిల్లలమర్రి, ఖమ్మం జిల్లాలో కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న శివాలయాలు దీన్ని పోలి ఉంటాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈ ఆలయంలోని గర్భగుడిలో వేణుగోపాలస్వామి విగ్రహం సూర్యకిరణాలకు అత్యంత కాంతివంతంగా కనిపిస్తుంది. ఆలయంలో దూపదీప నైవేధ్యంతో పాటు భక్తుల చూపులకు నోచుకోకుండా ఆదరణ కరువై కాల గర్భంలో కలిసిపోయో ప్రమాదం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. దేవాలయాలను కాపాడాల్సిన పురావస్తు శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి దేవాలయానికి పూర్వవైభవం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



గ్రామంలో శిథిలావస్థలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వ ఎండోమెంట్ అధికారులు కృషి చేయాలి. గత వైభవానికి ప్రతీకగా నిలిచిన సుందరమైన శిల్పకళా దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, పాలకులపై ఉంది. వెంటనే ప్రభుత్వం దేవాలయానికి మరమ్మతులు చేపట్టి దూపదీప నైవేధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలి.

- గునగంటి కాశయ్య, సిరికొండ

న్యూస్ బాక్స్

కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

చిలుకూరు: సంక్రాంత్రి పండుగ సందర్భంగా ఈనెల 13, 14, 15వ తేదీల్లో చిలుకూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి గ్రామీణ ప్రో కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ నిర్వాహకులు షేక్ పాషా, చేపూరి కొండలు, ముక్కా లక్ష్మీనారాయణ, అమరగాని లింగరాజు, మాదారపు కొండల్ శనివారం గ్రంథాలయంలో సంబంధింత కరపత్రాన్ని విడుదల చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు 95026 45068, 99129 50807 నంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

విప్రో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



బహుమతులను అందజేస్తున్న నిర్వాహకులు

మునగాల: మండల కేంద్రంలో శనివారం విప్రో కంపెనీ(సంతూర్)వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సం, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు స్థానిక గ్రంథాలయం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ గ్రామాల నుంచి 84మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలుగా మహిళా మండల నాయకురాళ్లు గడ్డం లత, సునందన, శాంతాకుమారిలు వ్యవహరించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విప్రో కంపెనీ డీలర్లు రాజేష్,శివశంకర్‌లు తెలిపారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

మోతె: ఆరోగ్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వారికి వైద్యసేవలు అందించాలని సూర్యాపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కళావతిబాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం రోగులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కృష్ణయ్య, మంగమ్మ, విష్ణు, నాగమణి పాల్గొన్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి

కోదాడఅర్బన్ : పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణంలోని వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కందుల అమరేందర్‌రెడ్డి కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రం సందర్భంగా కేంద్రం బృందాలు పర్యటించే సమయంలో వివరించాల్సిన అంశాలు, ఇతర కార్యక్రమాలపై శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో వ్యాపారస్తులు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి వేర్వేరుగా అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో పట్టణ ప్రజల భాగస్వామ్యం కీలకమని, కేంద్ర బృందాలు పర్యటించే సమయంలో వారికి పారిశుద్ధ్య అంశాలను ప్రజలు వివరించాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దండు శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వ్యాపారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం: ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కాసాని కిశోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంతో పాటు, చాకిరాలలో టీమాస్ ఆధ్వర్యంలో సమస్యలపై చేపట్టిన సర్వే అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రెయినేజీలు, అంతర్గత రోడ్లు పలు మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్,సత్యనారాయణ, వీరాంజనేయులు పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో సర్వే

కోదాడఅర్బన్ : పట్టణంలోని 26వ వార్డులో శనివారం టీమాస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని సాలార్జంగ్‌పేటలో పలు సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీమాస్ పట్టణ కమిటీ చైర్మన్ ఉప్పతల శ్రీనివాసరావు, సభ్యులు బాగ్దాద్, భాజాన్, రహీం, దశరథ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బ్యాక్‌లాగ్ పోస్టులు నింపాలి



మోతె: రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగం వస్తుందని యువత తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకుంది. మండలంలో నిరుద్యోగ యువత ఉద్యోగం కోసం గంపెడు ఆశతో మూడు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం నేటికీ ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు నింపకపోవడంతో నిరుద్యోగ యువతీ, యువకులు వయోభారం ఎక్కువై ఉద్యోగ అవకాశాలు కొల్పోతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు నింపి నిరుద్యోగ యువతను ఆదుకోవాలి.

- బైరపంగు అంబేద్కర్, హుస్సేన్‌బాద్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : ప్రాజెక్ట్ జడ్
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : అమెజాన్ అడ్వంచర్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు



అనంతగిరి: అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



కాపుగల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

అనంతగిరి : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. శనివారం కిష్టాపురంలో అంగన్‌వాడీ కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి రాగానే మొదటగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కిష్టాపురం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాణి, ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, వికలాంగుల కాంగ్రెస్ జిల్లా సంఘం అధ్యక్షుడు గురవయ్య, పీఆర్‌ఏఈ లక్ష్మారెడ్డి, సీడీపీఓ కృష్ణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి వాసు, క్షత్రయ్య, ఎంపీటీసీ మురళి, కోటేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

కాపుగల్లు అభివృద్ధికి సహకారం

కోదాడఅర్బన్ : మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. కాపుగల్లులో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనం, పశువైద్యశాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను శనివారం పాల్గొన్న ఆమె భవనాలను ప్రారంభించారు. గ్రామంలోని వీధి దీపాలను ఎల్‌ఈడీ బల్బులుగా మార్చేందుకు తన నిధుల నుంచి రూ. 10లక్షలు మంజూరు చేస్తానన్నారు. పశువైద్యశాల నిర్మాణానికి స్థలమిచ్చిన దాత ముత్తవరపు సత్యనారాయణను ఆమె అభినందించారు. గ్రామ సర్పంచ్ సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో పశు సంవర్ధక శాఖ జేడీ వేణుమనోహర్, టీఆర్‌ఎస్ కార్యదర్శి ఎర్నేని బాబు, నాయకులు కొల్లు శత్రుఘ్న, వెంకట్రాములు, దాసు, సీడీపీవో కృష్ణకుమారి, పీఆర్ ఎఈ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చిలుకూరు: మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన కందిబండ రాంబాయికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల మృతి చెందిన నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

దాడి కేసు నమోదు

నడిగూడెం: మండలంలోని చెన్నకేశ్వాపురానికి చెందిన పాలడుగు పరుశరామయ్య, తన భార్య లక్ష్మిపై శనివారం అదే గ్రామానికి చెందిన సామినేని శ్రీనివాసరావు పాత కక్ష్యలను దృష్టిలో పెట్టుకొని దాడి చేశాడు. బాధితుడు పరుశరామయ్య ఫిర్యాదుతో కేసు నమోదుచేసినట్లు ఏఎస్‌ఐ మల్లేష్ తెలిపారు.

యువకుడి మృతి

నడిగూడెం: కడుపులో నొప్పితో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగింది. ఏఎస్‌ఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దున్నా రమేష్(26) తెలవారు జామున కడుపులో నొప్పితో కోదాడకు 108 వాహనంలో తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుని భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సామాజిక అంశాలపై చైతన్యం చేయాలి

నడిగూడెం: సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యం చేయాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ పి.జానకి రాములు కోరారు. శనివారం మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, తండాలో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శీతాకాలం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి, ఉపసర్పంచ్ రమేష్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానాలు

కోదాడఅర్బన్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లోని అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణానికి చెందిన ఆకునూరు నరేష్‌నాయుడు, చలిగంటి లక్ష్మణ్, పత్తిపాక కృష్ణలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సురేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

అనంతగిరి : గోండ్రియాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు అధికారుల వేషధారణలో పాఠాలు బోధించారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్‌ఎం ఎండి హమీద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అంకతి మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

కోదాడఅర్బన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి అరెస్ట్ చేసిందని, ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు ఏపూరి రాజు డిమాండ్ చేశారు. మంద కృష్ణ అరెస్ట్‌కు నిరసనగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మధు, కోటేష్, రాజారావు, శ్రీను, శైలజ, పుల్లమ్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు మంజూరు

చిలుకూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లకు ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు అయినట్లు శనివారం ఎంపీడీఓ వివి.అప్పారావు, ఈవోఆర్డీలు ఇసాక్ హుస్సేన్‌లు తెలిపారు.

బోరు ప్రారంభం

కోదాడఅర్బన్ : జకాత్ ఫౌండేషన్, అప్సూస్ ఉమెన్ వెల్‌ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో 14వ వార్డులో నూతనంగా వేసిన బోరును శనివారం కౌన్సిలర్ ఎస్‌కె.నయీం ప్రారంభించారు. కార్యక్రమంలో జకాత్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ ఎండి. అఫ్జల్, నాయకులు ఎస్‌కె.లతీఫ్, సాధిక్, యాకూబ్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

మునగాల: మండల కేంద్రంలోని మద్యం దుకాణంతో పాటు, బరాఖత్‌గూడెంలో గల రెండు మద్యం దుకాణాలను కోదాడ ఎక్సైజ్ సీఐ రాగవీణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో గల సరుకుతో పాటు రికార్డును పరిశీలించారు.

రెండు మద్యం దుకాణాలు సీజ్

కోదాడ : పట్టణంలోని రెండు మద్యం దుకాణాలను శనివారం ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతున్నారనే ఆరోపణలపై స్థానిక ఎక్సైజ్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. రంగా థియేటర్ సెంటర్‌లో ఉన్న ద్వారక వైన్స్, నాగార్జున సెంటర్‌లో ఉన్న శ్రీహర్ష వైన్స్‌లలో అధిక ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలపై అధికారులు సీజ్ చేశారు. ఇటీవల మద్యం రేట్లను ప్రభుత్వం పెంచింది. కాని పాత వాటిని అవే ధరలకు అమ్మాల్సి ఉండగా వాటిని అధిక ధరలకు అమ్ముతున్నారని అధికారులు తెలిపారు. వీరికి 2 లక్షల రూపాయల అపరాధ రుసుం విధించనున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో కోదాడ ఎక్సైజ్ సీఐ సురేందర్, టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ పవన్‌గౌడ్, ఎక్సైస్ సీఐ జావీద్, ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



రజితారెడ్డిని సన్మానిస్తున్న పాస్టర్లు

కోదాడఅర్బన్ : పట్టణ సీఐగా పనిచేసి బదిలీపై వెళ్తున్న రజితారెడ్డిని శనివారం తెలంగాణ సోషల్ సర్వీస్ క్రిస్టియన్ వింగ్ ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు ఘనంగా సన్మానించారు. పట్టణ సీఐగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు వి.యోషయా, పాల్‌చారి, దేవసహాయం పాల్గొన్నారు.

Zone Guide

నేడు విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం

కోదాడ: విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ సర్వసభ్య సమావేశం ఆదివారం కోదాడలోని పబ్లిక్ క్లబ్‌లో జరగనుంది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. అదే విధంగా 2017లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించనున్నారు.

నేడు త్యాగరాజ ఆరాధనోత్సవాలు

కోదాడ: త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం కోదాడలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు గలమురళి కె.శివప్రసాద్‌చే ఈలపాట ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య ప్రియులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

లంబాడా విద్యార్థి సంఘం ఎన్నిక



కోటేష్‌నాయక్

కోదాడఅర్బన్ : ఎల్‌హెచ్‌పీఎస్ అనుబంధ విద్యార్థి సంఘం లంబాడా విద్యార్థి సంఘం (ఎల్‌ఎస్‌ఓ) కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ధరావత్ కోటేష్‌నాయక్ ను నియమిస్తూ ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యానాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవినాయక్ పాల్గొన్నారు.

పట్టణ సీఐగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



శ్రీనివాస్‌రెడ్డి

కోదాడఅర్బన్ : పట్టణ నూతన సీఐగా యు.శ్రీనివాస్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్‌ఐగా గతంలో మేళ్ల చెరువులో పనిచేశారు. హైదరాబాద్ కాచిగూడలో పనిచేస్తున్న ఆయన ఇటీవలే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌లు సన్మానించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడఅర్బన్ : ఐఎన్‌టీయూసీ అనుబంధ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం–3194 కోదాడ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం కోదాడ పట్టణంలో జరిగింది. యూనిట్ నూతన అధ్యక్షురాలిగా చెన్న విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తొనుకునూరి కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.కరుణ, కోశాధికారి జి.ప్రమీల, ఉపాధ్యక్షులుగా బి.ఉమామహేశ్వరి, శైలజ, లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా లింగయ్య, శాంతకుమారి, సరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జ్యోతిశ్రీ, లక్ష్మి, ఉమామహేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రమీల, భవాని, రూప, శ్రీదేవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి పాల్గొన్నారు. కోదాడ యూనిట్ నిర్మాణానికి స్థలం ఇచ్చిన లచ్చిరాంనాయక్‌ను సన్మానించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

కోదాడఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లలో బీసీ కులాలలో అర్హులైన వారికి కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధికార ప్రతినిధి మండవ చంద్రయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు.

సభకు తరలివెళ్లిన నాయకులు

కోదాడఅర్బన్ : సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన సభకు, సంస్థ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమానికి శనివారం కోదాడ పట్టణం నుంచి ఆ సంస్థ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.




ఫొటో పంపిన వారు : వెంకన్న, తుంగతుర్తి

తిరుమలగిరి : తుంగతుర్తి మండలంలోని ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణం పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. దీంతో అక్కడ ఉన్న మెటీరియల్‌ను ఇతరులు తస్కరిస్తున్నారు. ట్యాంకు నిర్మాణం పనులను వేగవంతంగా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

మధ్యాహ్న భోజనం.. రుచికరం !

- శనివారం వెజ్‌బిర్యానీ వండేందుకు చర్యలు
- కేంద్ర బృందం సలహాతో కొత్త ఆలోచన
- అమలైతే ప్రయోజనకరమని భావిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు


మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు

ఆదేశాలు రాగానే అమలు చేస్తాం



విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో తప్పని సరిగా మెనూ పాటించాలి. దీనిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నాం. వెజ్ బిర్యానీ అందించే ఆలోచన మంచిదే. ఆదేశాలు రాగానే అమలు చేస్తాం.

- వి.వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, తాటిపాముల

తిరుమలగిరి :

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో ఎన్ని రకాల నిబంధనలు తెస్తున్నా దీనిపై విమర్శలు తగ్గడం లేదు. పర్యవేక్షణ కమిటీలు, సెల్ మెసేజ్‌లు, రోజువారి విద్యార్థుల నమోదు వంటి వాటితో పాటు సన్న బియ్యంతో కూడిన భోజనాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. అయినా పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందని పరిస్థితిలో ఉండడంతో కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల పాఠశాలను పరిశీలించిన కేంద్ర బృందం మధ్యాహ్న భోజనం చాలా మంది విద్యార్థులకు రుచికరంగా అందడం లేదని గుర్తించింది. దీనిని పరిగణలోనికి తీసుకున్న కేంద్రం ప్రతి శనివారం విద్యార్థులకు కూరగాయలతో (విజిటేబల్) బిర్యానీ అందించాలని విద్యా శాఖకు సూచించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కనీసం శనివారం రోజైనా రుచికరమైన భోజనం తినేందుకు ఆస్కారం ఉంటుందని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. కొత్త మార్పుపై అధికారుల పర్యవేక్షణ ఉంటే ప్రయోజనం ఉంటుందని తల్లిదండ్రులు అంటున్నారు.

భోజనం తీరు ఇలా..

ప్రస్తుతం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు వారంలో మూడుసార్లు గుడ్డుతో పాటుగా సాంబార్, పప్పు, కిచ్‌డి, ఏదో ఒక కూరగాయ, సన్న బియ్యంతో కూడిన భోజనం అందిస్తున్నారు. వీటితో పాటు కొత్త మార్గదర్శకాల ప్రకారం ప్రతి శనివారం కూరగాయలు, బఠానీలు, శెనగలు, మీల్‌మేకర్లు తదితర వాటితో చేసే బిర్యానీతో పాటుగా కుర్మా, పెసరపప్పు కిచిడి, చట్నీతో కూడిన భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోజువారి భోజనం కంటే ఈ భోజనం రుచిగా ఉండే అవకాశం ఉంటుండడంతో విద్యార్థులు ఆసక్తి చూపుతారని, ఇది ఆరోగ్యానికి కూడా మంచిదని విద్యా శాఖ అంచనా వేస్తోంది. దీనిని పక్కాగా అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. తిరుమలగిరి మండలంలో 9 ఉన్నత, 3 ప్రాథమికోన్నత, 37 ప్రాథమిక పాఠశాలల్లో 4005 మంది విద్యార్థులు చదువుతున్నారు.

న్యూస్ బాక్స్

మిషన్ కాకతీయ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎస్.ఎ.రజాక్

మద్దిరాల : మండల కేంద్రంలో మిషన్ కాకతీయ మూడోవిడత పనులను సింగిల్‌విండో చైర్మన్ ఎస్.ఎ.రజాక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని గోపోనిబంధం కుంటకు రూ.50.35 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంపాక మంజుల, సైదులు, ఉప సర్పంచ్ నల్లమాస రాములు, ఏబీ ఏఈ రమేష్, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్, కొలగాని వెంకన్న, శేరి సోమిరెడ్డి, దామోదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంపాక సుధాకర్, ఆలకుంట్ల ఎల్లయ్య, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రోడ్డు డ్యాం మరమ్మతు


మరమ్మతు చేయిస్తున్న సోమేష్‌గౌడ్

అర్వపల్లి : తిమ్మాపురం-సంగెం రహదారిపై కోడూరు శివారులో దెబ్బతిన్న రోడ్డుడ్యాంను టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుండగాని సోమేష్‌గౌడ్ స్వచ్ఛందంగా మరమ్మతు చేయించారు. అయితే కోడూరు శివారులోని రోడ్డు డ్యాం పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడంతో స్థానికులు విషయాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కాకుండా గుంతలు పూడ్చివేయించి తాత్కాలిక మరమ్మతు చేయించాలని స్థానిక టీఆర్‌ఎస్ నాయకుడు సోమేష్‌గౌడ్‌ను కోరడంతో ఆయన రూ. 20వేలు వెచ్చించి రోడ్డు డ్యాంపై సిమెంట్‌తో గుంతలు పూడ్చించి మరమ్మతు చేయించారు.

స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి


రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ

నూతనకల్ : ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని చేరుకునే విధంగా అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని డిప్యూటీ సీఈఓ ఎల్. విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 2015-16, 2017 సంవత్సరాల వార్షిక తనిఖీల్లో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 90శాతం మేర మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగతా వాటిని త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసోజు సుమలత, ఎంపీడీఓ ఎండీ. ఫసియొద్దీన్, ఏపీఓ ఈశ్వర్, గౌస్, సీనియర్ అసిస్టెంట్ శరత్‌చంద్ర, పీఆర్ఏఈ లావణ్య, పంచాయతీ కార్యదర్శులు బీఘ రాజేష్‌గౌడ్, హరికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులను తొలగించాలి


మాట్లాడుతున్న ఆకుల బుచ్చిబాబు

నాగారం : మండల కేంద్రంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల బుచ్చిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బెల్ట్‌షాపులు రోడ్డుకు సమీపంలో ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోలీసులు స్పందించి బెల్ట్‌షాపులను మూసివేయించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంభం కర్ణాకర్, నాయకులు బయ్యం వెంకన్న, దోమల వెంకన్న, లింగారెడ్డి, రాంమూర్తి, ఉపేందర్, అమర్, వెంటరత్నం, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

నూతనకల్ : పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా విధిగా టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి అనిల్‌కుమార్ గౌడ్ రైతులను కోరారు. శనివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది లక్ష్మమ్మ, లింగానాయక్, మంజుల, సైదులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



తిరుమలగిరి : మామిడాల గ్రామంలోకి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తొర్రూరు-తిరుమలగిరి ఆర్అండ్‌బీ వరకు నడిచి వెళ్లాల్సి వస్తుంది. అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలి.

- అబ్బాస్, మామిడాల

24 గంటల కరెంటు వద్దు



తిరుమలగిరి : భూగర్భ జలాలు అడుగంటడంతో ఇప్పటికే బోర్లలో కొద్దిపాటి నీళ్లే వస్తున్నాయి. 24 గంటల కరెంటు వస్తుండటంతో బోర్లు పూర్తిగా ఎండి పోతున్నాయి. అధికారులు స్పందించి గతంలో మాదిరిగానే కరెంటు సరఫరా చేయాలి.

- సైదులు, వెలిశాల

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన తుంగతుర్తి

సాక్షి సూర్యాపేట

ఆదివారం | జనవరి | 7 | 2018

న్యూస్ బాక్స్

నెల్లిబండ తండాలో గ్రామసభ

తిరుమలగిరి : తిరుమలగిరి గ్రామ ఆవాస పరిధిలోని నెల్లిబండ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు, ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు వద్దని, తిరుమలగిరి గ్రామ పంచాయతీలోనే కలిపి ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిశ్చంద్రనాయక్, ఉప సర్పంచ్ బత్తుల శ్రీను, వార్డు సభ్యులు నరోత్తమ్‌రెడ్డి, బిచ్యానాయక్, రవీందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

తుంగతుర్తి : గానుగుబండ గ్రామానికి చెందిన పోలెపాక నర్సమ్మ(55) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ సదర్భంగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య మృతురాలి భౌతికకాయంపై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పంజాల ప్రభాకర్, రామచంద్రు, లింగయ్య, వెంకన్నలు ఉన్నారు.

24గంటల విద్యుత్‌ను రద్దు చేయాలి

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24గంటల విద్యుత్‌ను వెంటనే రద్దు చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు తుమ్మ రామస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగానికి క్రమం తప్పకుండా 12గంటల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందని అన్నారు. 24గంటల విద్యుత్‌తో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లతో నిత్యం బోర్లు పోస్తే భూగర్భ జలాలు ఇంకిపోయి కరువు సంభవిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, సంద రవి, గులాం సందాని, గణేష్‌లు తదితరులు ఉన్నారు.

టీ-మాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

నాగారం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో టీఆర్‌ఎస్‌పార్టీ పూర్తిగా విఫలమైందని టీ-మాస్ మండల కన్వీనర్ కడియం కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో టీ-మాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో 170 మందికి ప్రభుత్వం గతంలో భూపట్టాలు జారీ చేసిందని, కానీ నేటికీ వారికి భూమి కేటాయించలేదన్నారు. 60శాతం మందికి ఇందిరమ్మ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, డ్రెయినేజీలు, మరుగుదొడ్లు లేవని అన్నారు. కార్యక్రమంలో టీ-మాస్ నాయకులు పాముకుంట్ల రాములు, దర్శనం మల్లయ్య, వల్లాల లింగయ్య, బుర్ర ఎల్లాగౌడ్, వల్లలా లింగయ్య, సిద్దమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి :

టీఆర్‌ఎస్ పార్టీ సభ్యులు మరణిస్తే వారి కుటుంబాలను పార్టీ పరంగా ఆదుకుంటామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చెప్పారు. జాజిరెడ్డిగూడెంలో టీఆర్‌ఎస్ నాయకుడు గీస వీరయ్య తండ్రి వెంకయ్య దశదినకర్మలో శనివారం ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే చింతల ఇస్తారి ఇటీవల మరణించగా పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును భార్య మంజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావుల మనీషా, దావుల వీరప్రసాద్, మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి, పి. ఎర్రనర్సయ్య, మొరిశెట్టి ఉపేందర్, మామిడి సత్యనారాయణ, హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, దండ వీరారెడ్డి, సర్పంచ్ జీడి వీరస్వామి, జలేందర్, గీస వీరయ్య, భద్రయ్య, కొప్పుల సోమిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శ్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలి



సర్వే చేస్తున్న టీమాస్ నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం వాసులు ఎదుర్కొంటున్న శ్మశాన వాటిక సమస్య తీర్చుటకు అధికారులు వెంటనే స్థలాన్ని ఏర్పాటు చేసి ఉపాధిహామీ పథకంలో నిర్మించాలని టీ-మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. శనివారం జాజిరెడ్డిగూడెంలో టీ-మాస్ ఆధ్వర్యంలో సమస్యలు తెలుసుకోవడానికై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రజకులకు దోభీఘాట్లు నిర్మించాలని, వృద్ధులకు రావాల్సిన అభయహస్తం పింఛన్లు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిగ వెంకన్న, మాదగాని ముత్తిలింగయ్య, డి. బాలయ్య, పి.మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటే శిక్షణ



కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల, గోరెంట్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో బాలికలకు శనివారం కరాటే శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రాజేష్, ఉపేందర్, వెంకటేష్‌లు మాట్లాడుతూ మహిళలపై జరిగే దాడులను అరికట్టడం కోసమే ఇలాంటి శిక్షణ తరగతులను విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్, అస్రూ మ్, శ్రీనివాస్, రావుల అవిలయ్య, గోరంట్ల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, విజయ్‌కుమార్, రజన, శేఖర్, అజయ్‌కుమార్, పీఈటీ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీరులో చెత్తా చెదారం

తిరుమలగిరి : తిరుమలగిరిలోని మద్యం దుకాణంలో ఓ వినియోగదారుడు కొనుగోలు చేసిన బడ్వయిజర్ బీరులో చెత్తా చెదారం ప్రత్యక్షమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎల్సోజు నవీన్‌చారి మండల కేంద్రంలోని తిరుమల వైన్స్‌లో బడ్వయిజర్ బీరు కొనుగోలు చేశాడు. బీరును తాగడానికి మూత తీస్తుండగా బీరు లోపల చెత్తా చెదారం ఉండడంతో గమనించి స్థానిక వైన్స్‌లో ఇచ్చి వేశాడు. దీనిపై దుకాణం యజమానిని వివరణ కోరగా బీరు సీసాలను సరిగా కడగక పోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతాయని, కంపెనీ వారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



బీరులో అడుగున ఉన్న చెత్త

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మద్దిరాల : చందుపట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్యాధికారిని పార్వతి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఆకుల శ్రీను, ప్రధానోపాధ్యాయుడు మేడిపల్లి శ్రీనివాస్, ఫార్మాసిస్టు వనజ, ఏఎన్ఎంలు గీత, మమత, జయమ్మ, నాగరాణి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, నాగునాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సర్పంచ్ ఎనిగతల సోమయ్య, ఎంపీటీసీ ఎలిమినేటి రమాదేవిప్రభాకర్‌లు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెవుల భద్రయ్య, తన్నీరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

Zone Guide

యూత్‌కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం యూత్‌కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జటంగి మహేష్, ఉపాధ్యక్షులుగా పేరాల నవీన్, బయ్య ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా జటంగి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిప్పలపల్లి ఉపేందర్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల బుచ్చిబాబు, చిప్పలపల్లి అమర్, ఎం.మహేందర్, ముల్కపురి పుల్లయ్య, రామకృష్ణ, లింగయ్య, సైదులు, వెంకటమల్లు, శోభన్, నర్సయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ క్రీడలు

తుంగతుర్తి : వెలుగుపల్లి గ్రామంలో మోదాల శేఖర్ జ్ఞాపకార్థం జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శనివారం రెండవ రోజు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ కిక్రెట్ పోటీల్లో 28జట్లు పాల్గొంటున్నాయి. రెండవ రోజు తుంగతుర్తి/సింగారం, వెలుగుపల్లి/రాజనాయక్ తండా, కొమ్మాల/అన్నారం జట్లు తలపడగా తుంగతుర్తి, వెలుగుపల్లి, అన్నారం జట్లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు అర్జున్, పరమేష్, నాగరాజు, బొల్లం సైదులు, సాయి, బాలరాజు, సుమన్, వెంకన్న, రాజేశ్, చరణ్, మణి, మధూకర్, మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

ఇంటర్వ్యూ



పి. ఉమామహేశ్వరరావు

అంశం : ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు

విద్యుత్ ఏఈఈ, అర్వపల్లి

అర్వపల్లి :

ప్రశ్న : మండలంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అమలు ఎలా ఉంది?

జవాబు : ఈ నెల 1 నుంచి మండలంలో 24 గంటల విద్యుత్‌ను సాగుకు అందిస్తున్నాం.

ప్రశ్న : ఆటోమెటిక్ స్టాటర్ల తొలగింపు జరుగుతుందా?

జవాబు : వ్యవసాయానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించుకోవాలి.

ప్రశ్న : సాగుకు నిరంతర కరెంటు ఇస్తున్నందున ఓవర్‌లోడ్ సమస్య రాకుండా ఏమి చర్యలు తీసుకున్నారు?

జవాబు : ఓవర్‌లోడ్ సమస్య తలెత్తకుండా అర్వపల్లిలోని విద్యుత్ ఉపకేంద్రంలో రూ.50లక్షలతో అదనంగా 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశాం.

ప్రశ్న : అటోమెటిక్ స్టాటర్లు తొలగించడం జరుగుతుందా?

జవాబు : ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించుకొనుటకు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న : మండలంలో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?

జవాబు : మండలంలో మొత్తం 10,882విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 6వేల గృహాల కనెక్షన్లు, 4,530 వ్యవసాయావుల కనెక్షన్లు, 290 పరిశ్రమల కనెక్షన్లు ఉన్నాయి.